వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 17, ఫిబ్రవరి 2024 16 పేజీలు

# 4044 కోట్ల అంచనా వ్యయంతో..
## వార్షిక ప్రణాళికను ఆవిష్కరించిన కలెక్టర్

రుణ ప్రణాళిక లక్ష్యాలను అన్నిరంగాల్లో సాధించాలి
జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




*మహబూబాబాద్, ప్రభాతవార్త*

రుణ ప్రణాళిక లక్ష్యాలను అన్ని రంగాలలో సాధించేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా

16లో...

# గడువులోపు.... గగనమే



- విద్యుత్ సిబ్బందికి గృహజ్యోతి నమోదు బాధ్యతలు
- రేషన్, ఆధార్ కార్డు, సెల్ నంబర్ తప్పనిసరి
- అద్దెకుంటున్న వారి వివరాలు సైతం నమోదు
- ఉచితంపై జిల్లాలో అధికారుల బిజీబిజీ
- 19లోగా నమోదు పూర్తి కావాలని ఆదేశాలు
- ఇప్పటివరకు 50శాతమే నమోదు..

*వరంగల్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న గృహ జ్యోతి పథకం అమలుకు అడుగులు పడు తున్నాయి. వేసవికి ముందే 200 యునిట్లలోపు విద్యుత్ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం చల్లటి కబురు చెప్పేందుకు సిద్ధమవుతోంది. గృహ జ్యోతి అర్హుల వివరాల సేకరణ ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా అధికారులు ప్రారంభించారు.

2 పేజీలో



# ఈ నెల 21న.... మహాఘట్టం

వివరాలు 2లో..

- లక్షల్లో తరలి వస్తున్న భక్తజనం
- మేడారం ఏరియా 10 కే.ఎం పరిధిలో భక్తులు
- అడవిలో చెట్టు, పుట్ట అనకుండా భక్తులు విడిది
- వాహనాలతో నిండిన జాతర రోడ్లు
- కిటకిటలాడుతున్న సమ్మక్క సారలమ్మ గద్దెలు
- 21న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు ఆగమనం
- 22న చిలకలగుట్ట నుండి గద్దెలకు సమ్మక్క పయనం
- 23న శుక్రవారం మొక్కులు చెల్లించనున్న భక్తులు
- 24న శనివారం వనప్రవేశం నిర్వహణకు సిద్ధం


*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతరకు మండెమెలిగే పండుగతో అంకురార్పణ జరిగింది. మూడవ ఘట్టంగా మహాజాతర ప్రారంభం కానుంది. మళ్ళీ 21న బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. సమ్మక్క పూజా రులు, సారలమ్మ పూజారులు సిద్ధమవు తున్నారు. ఈ వారం మండె మెలిగే పండుగ ముగి యడంతో మళ్లీ బుధ వారం దేవ



# కదం తొక్కిన... కార్మికలోకం

వివరాలు 2లో..



- ధర్నాలు, ర్యాలీలతో హోరెత్తిన పట్టణాలు
- వేలాదిగా తరలివచ్చిన కార్మికులు
- నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమ్మె ప్రశాంతం

*వరంగల్, ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్త పారిశ్రామిక పమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఉమ్మడి జిల్లాలో కార్మిక లోకం కదం తొక్కింది. అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలు, ధర్నాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి పోచమ్మ మైదాన్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. దీంతోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గ సెంటర్లలో, మండల కేంద్రాల్లో ర్యాలీ, నిరసనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా

# సామాజిక న్యాయానికి.... తొలి అడుగు





- బీసీ కుల గణన బిల్లు ఆమోదంపై హర్షాతిరేకం
- శభాష్ సీఎం రేవంత్... బీసీ సంఘాలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

స్వాతంత్ర్యం నాటి నుండి ఓటు బ్యాంకుగానే ఉంటూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీసీలకు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపడుతామని ప్రక టించిన విషయం విధితమే ఆనేపథ్యంలోనే శుక్ర వారం తెలంగాణ రాష్ట్ర శాసన..

వివరాలు 2లో..

# స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా ..... సిరిసిల్ల రాజయ్య

16 పేజీలో



సభ్యుడిగా డోర్నకల్‌కు చెందిన నెహ్రూనాయక్
కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

*వరంగల్, ప్రభాతవార్త :*

# ఈ నెల 21న మహాఘట్టం

మొదటి పేజీ తరువాయి :

వారం దేవతల ఆగమనానికి అన్ని విధాలుగా సిద్ధం చేశారు. ఇప్పటికి వారం రోజులుగా లక్షల్లో తరలివస్తున్న భక్తులతో జాతర ప్రాంగణాలన్ని నిండిపోతున్నాయి. మేడారం ఏరియాలో 10 కిలో మీటర్ల పరిధిలో భక్తులు ఉంటున్నారు. అడవిలో చెట్టు పుట్ట అనకుండా భక్తులు విడిది చేస్తున్నారు. ఉదయం వచ్చిన వాహనాలలో రోడ్లపై నిలుపుకుని అడవిలోకి వెళ్లి వంటవార్పు చేసి విశ్రాంతితో సాయంత్రానికి తిరుగు ప్రయాణం అవుతున్నారు. వాహనాలతో నిండిన జాతర రోడ్లను చూస్తే ఊపిరి ఆడకపోతుంది. అంతేకాకుండా బుధ, గురు ఆదివారాలు మాత్రమే భక్తులు మందకోడిగా వచ్చేది. కానీ జాతర 15 రోజుల నుండి వేలు దాటి లక్షల్లోకి వెళ్ళారు. పొరుగు దేశాలు, పొరుగు రాష్ట్రాలు, భక్తుల రాక పెరిగింది. పొరుగు దేశాల నుండి వచ్చే పర్యాటకులు, ఎన్నారైలు, వ్యాపారస్తులు



వాహనాలలో హైద్రాబాద్, వరంగల్, నగరాల నుండి తరలివస్తున్నారు. దీంతో రోడ్లన్ని మేడారం వైపుగా అన్నట్లుగా ఉంటున్నాయి. సమ్మక్క బిడ్డ సారలమ్మ, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గమ్యస్థానాల నుండి బుధవారం రోజున గద్దెలకు చేరుకుంటారు. గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుండి సమ్మక్కదేవత గద్దెలకు చేరుకుంటుంది. పూజార్లతో ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధవారం మేడారం వచ్చిన సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్న, పూజార్లకు సమ్మక్క పూజార్లు ఎదుర్కోలు చేస్తారు. గుడిలోకి తీసుకు వెళ్ళి నూతన వస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం సమ్మక్క దేవతను డోలు వాయిద్యాలతో, మేళతాళాలతో గద్దెల వద్దకు తీసుకుని వెళ్ళి



ప్రతిష్ఠ చేస్తారు.

**-అడవిలో మొక్కులు,పూజలు**

మండెమెలిగే పండుగ ముందు రోజుల్లో వేలాదిగా వచ్చే భక్తులు లక్షలాదిగా తరలి వస్తున్నారు. మేడారం ఏరియాలో ఏటు అడవి అంతా జనారణ్యంగా మారింది. అంతేకాకుండా తాడ్వాయి నుండి మేడారం వరకు అడవిలో వాహనాలు నిలుపుకుంటున్నారు. చెట్టు, పుట్ట అనకుండా అడవి అంతా జనమే కనిపిస్తున్నారు. దీంతో భక్తుల సందడి బాగా పెరిగింది. గద్దెలకు వెళ్ళకుండా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వాహనదారులు అడవుల్లో నిలుపుకుంటున్నారు. వంట వార్పు చేసి యేటలను మొక్కుకుని పూజలు చేస్తున్నారు. పూర్వకాలంలో ఈ విధంగా ఉండకపోయేది. ఎడ్లబండ్లలో వస్తున్న భక్తులు ఖచ్చితంగా గద్దెల వరకు వచ్చేది. ఎడ్ల బండ్లు కనుమరుగు కావడంతో వాహనాలలో వస్తున్నారు.

**-పస్ర నుండి చింతల క్రాస్ వరకు ఇబ్బందులే**

పట్టణాల నుండి మేడారం వెళ్ళే భక్తులు సులువుగా వెళ్ళాలని పస్ర నుండి చింతల క్రాస్ వద్దకు చేరుకుంటున్నారు. ప్రైవేటు వాహనాలు వెంబడిగా పెరగడంతో వాహనదారుల రద్దీ పెరిగి ఒత్తిడి బాగా ఏర్పడుతుంది. దీంతో రోడ్డుపై ఎక్కడ చూసినా వాహనాలు ఆగి ఉండడం కిలోమీటర్ వరకు ఉంటుంది. ఇక్కడ ఒక వాహనం రోడ్డుకు అడ్డంగా తిరిగిన గంటల తరబడి కిలోమీటర్ల దూరం వేచి చూడాల్సి వస్తుంది. ఎండలో ప్రయాణికులు, పిల్లలు పడే ఇబ్బందులు అన్ని, ఇన్ని కావంటున్నారు.

# గడువులోపు గగనమే

మొదటి పేజీ తరువాయి :

ఇందుకుకోసం అర్హుల వివరాల సేకరణకు స్పాట్ బిల్లింగ్ కార్మికులు, ఉద్యోగులను సిద్ధం చేశారు. స్పాట్ బిల్లింగ్ యంత్రంలో గృహజ్యోతి లబ్ధిదారుల వివరాల సేకరణకు గాను కొత్తగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను అప్‌లోడ్ చేశారు. వరంగల్‌జిల్లా వ్యాప్తంగా 2,26,902 కనెక్షన్లు ఉన్నట్లు అంచనా వేశారు. వీరిలో ఇప్పటి వరకు సగం మంది వినియోగదారు వివరాలు సేకరించి నమోదు చేశారు. ఈనెల 19వ తేదీలోగా నమోదు పూర్తి కావాలని ఆదేశాలు ఉండడంతో అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. అయినా గడువులోగా పూర్తి అయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

**ఇవి తప్పనిసరి..**

విద్యుత్ సిబ్బంది వివరాలు నమోదు చేసుకునేందుకు వచ్చినప్పుడు వినియోగదారులు తమ ఆధార్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్లు స్లిప్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఇటీవల ప్రజాపాలన అభయహస్తం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ సిబ్బందికి ప్రస్తుతం విధిగా వివరాలు అందజేయాలి. వినియోగదారులు దరఖాస్తు సమయంలో పొరపాటుగా వివరాలు అందజేసినా ఈ సమయంలో ఆయా వివరాలు సరిచేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఒకే ఇంట్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ మీటర్లు ఉన్నా ఒకే మీటర్ ఈ పథకం వస్తుంది. ఒక వేళ ఆదే ఇంట్లో ఎవరైన అద్దెకు ఉంటే వారు వినియోగస్తున్న యూనిట్లు కూడా నమోదు చేస్తారు. ఒకే ఇంట్లో రెండు మీటర్లుండి కుటుంబ సభ్యులు వేర్వేరుగా ఉంటే రెండింటి వివరాలు సేకరిస్తారు.

**మార్గదర్శకాలు వస్తేనే స్పష్టత**

జిల్లాలో గృహజ్యోతి పథకం కింద విద్యుత్ వినియోగదారుల వివరాల నమోదు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వస్తేనే స్పష్టత వచ్చే అవకాశముంది. ప్రస్తుతం ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 100 యూనిట్లలోపు కరెంట్ వినియోగిస్తున్న ఎస్సీలు 2,85,979, ఎస్టీలు 1,98,192 మందికి ఇప్పటికే ప్రభుత్వం ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తోంది. వీరితో పాటు నాయీబ్రాహ్మణులు, దోబీ ఘాట్‌లకు సైతం ఉచితంగా అందజేస్తుంది. తాజాగా విద్యుత్‌శాఖ వినియోగదారుల నుంచి రేషన్, ఆధార్, మొబైల్ నెంబర్ల అనుసంధానంతో గృహ వినియోగదారుల అందరికీ 200 యునిట్లలోపు ఉచిత కరెంట్ అందుతుందా లేదా రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే వర్తింపజేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయం మేరకు ఆధారపడి ఉంది.

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**: పి.మధుసూదన్‌రావు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ**

గృహజ్యోతి పథకం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరి వివరాలు సేకరిస్తామని ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.మధుసూదన్‌రావు తెలిపారు. అందుబాటులో లేని వినియోగ దారులు తమ వివరాలు సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ఆయా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని ఎస్‌ఈ చెప్పారు.

# నూతన డీఆర్డీఓ కౌసల్యాదేవిని కలిసిన సెర్ప్ ఉద్యోగులు

*వరంగల్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నూతన డిఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కౌసల్యాదేవిని,ఇంచార్జీ అడిషనల్ డిఆర్డీవో మునిగాల దయాకర్‌ను శుక్రవారం జిల్లాయూనియన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభా కాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాలతో ఘనంగా సత్క రించారు.ఈ సంద ర్భంగా డిఆర్డీవో కౌసల్యాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్దేశించిన లక్ష్యా లను సకాలంలో పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా యూనియన్ నాయకులు గుండేటి లవకుమార్,గడ్డి అశోక్,గోలి కొము రయ్య, రవీందర్, సుజాత, పద్మ,దేవేంద్ర, బొజ్జ సురేష్, యాదగిరి, యాకుబ్,బాబు, రవీందర్, రాజు, శోభ, శ్రీలత, మంజుల, నరసయ్య, కరుణ, 43మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## 19, 20 డివిజన్లలో నేడు నీటిసరఫరా బంద్

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని కాశీబుగ్గ పరిధి ఎరుకల వాడ వాటర్ ట్యాంక్‌లో గేట్ వాల్స్ అవుట్ లేట్ మరమ్మతుల పనులు కొనసా గుతు న్నందున 19వ డివిజన్ పరిధిలోని వివేకానంద కాలనీ 1,2 ప్రాంతాల్లో, 20వ డివిజన్ పరిధిలోని శాంతినగర్, పద్మానగర్, చెరువుకట్ట ప్రాంతాల్లో శనివారం నీటి సరఫరా ఉండదని, ఆ ప్రాంత వాసులు సహకరించాలని బల్దియా డి సారంగం తెలిపారు.

# కదం తొక్కిన కార్మికలోకం

మొదటి పేజీ తరువాయి :



రెండు రోజుల పాటు నిరసనలు తెలుపాలని పిలుపునిచ్చారు. ఆయా జిల్లాలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయానికి
# తొలిఅడుగు

మొదటి పేజీ తరువాయి :

సభలో రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కుల గణన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీంతో తెలంగాణలో ఉన్న బీసీ కులాలకు సామాజిక న్యాయానికి సీఎం రేవంత్ ప్రభుత్వం తొలి అడుగు వేసినట్లయింది. 78 స్వాతంత్ర్య భారత దేశంలో బీసీ కుల గణన చేపట్టక పోవడం శోచనీయమని పలు రాష్ట్రాల బీసీ సంఘాలు ఉద్యమాలు చేసినప్పటికీ ఏ రాష్ట్రం కూడా బీసీ కుల గణనకు మొగ్గు చూపకపోవడం దేశంలో అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా ఇంత వరకు కుల గణనపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించకపోవడం ఆయా రాష్ట్రాల్లో నివసిస్తున్న బీసీ సంఘాలు, కేంద్ర ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలనే కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ, భారత్ జూడో యాత్ర సందర్భంగా తాము దేశంలో అధికారంలోకి వస్తే బీసీ కుల గణన చేపడుతామని ప్రకటించిన విషయం విధితమే. రాముల్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో నూటికి 56 శాతం ఉన్న బీసీ కులాలకు ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో తీర్మాణం చేయడం పట్ల తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బీసీ సంఘాలు కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించడంతో పాటు లోకల్ బడీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించే దిశగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చొరవ చూపడం పట్ల తెలంగాణలోని బహుజనులు పలు బీసీ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు న్యాయం చేయాలని పలు బీసీ సంఘాలు కోరుతున్నాయి.

**కుల గణన బిల్లు ఆమోదంపై ఓరుగల్లు బీసీ నేతల మనోగతం....**

**కూరపాటి వెంకటనారాయణ...**



తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆది నాయకుడు రాహుల్‌గాంధీ జనగణన చేయిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాడానికి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి మండలిలో తీర్మానం చేయడమే గా ఈ రోజు శాసన సభలో ఈ మేరకు తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. సమాజంలో అన్ని సామాజిక వర్గాలకు ఆర్థిక రాజకీయ సాంస్కృతిక, సామాజిక రంగాల్లో సమన్యాయం చేయడానికి ఆయా సామాజిక వర్గాల జనాభా వారి స్థితిగతులు తెలుసుకోవడం ఆవశ్యకం. అభివృద్ధికి కావలసిన ప్రణాళిక రచన, వ్యూహాలు కూడా రచించడానికి ఈ జనగణన అవసరం.ఈ తీర్మానం ప్రకారం జనగణన జరిపించిన ఈ వర్గాలకు తగిన న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముఖ్యంగా మంత్రి మండలి సభ్యులు శాసన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు.

**కుల గణనతో సామాజిక న్యాయం....**

**-తిరునహరి శేషు**



కుల ఆధారిత జన గనన చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయటానికి స్వాగతిస్తున్నామని ఆర్థిక సామాజిక న్యాయం, సాధించడానికి కుల ఆధారిత జనగణన ఎంతగానో ఉపయోగపడుతుంది. 1931 తరువాత దేశంలో కుల ఆధారిత జనగణన జరగకపోవడం వలన దేశంలో మెజార్టీ వర్గాలైన వెనుకబడిన తరగతుల ప్రయోజ నాలకి సంక్షేమానికి విఘాతం కలిగింది. బీహార్‌లో కుల ఆధారిత జనగణన జరిగిన తరువాత అనేక రాష్ట్రాలు కుల గణన చేయడానికి ముందుకు వస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని, గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసినా సర్వే వివరాలను వెల్లడి చేయకుండా గోప్యంగా ఉంచింది. కుల గణన రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా మిగిలిపోతుంది కుల గణనతో ఉద్యమ ఆకాంక్ష అయిన సామాజిక తెలంగాణకి అవకాశం దక్కుతుందన్నారు.

## సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ముల్కనూర్ సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరించారు. శుక్రవారం సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మండల తహసిల్దార్ అధికారి ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం ఆవిష్కరించారు. అనంతరం జాతర కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కోసం జరిగే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొన్నాల సరోజన, ముల్కనూర్ మాజీ సర్పంచ్ కొలుగూరి రాజు, సమ్మక్క సారలమ్మ మాజీ చైర్మన్ ఆదరి రవి, ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, ఎంపిఓ నాగరాజు, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, మాడుగుల గోపి, రామోజీ సమ్మయ్య, గుడికందుల సమ్మయ్య, దొంతర వేణి రవి, మడిపల్లి సదానందం, జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సునీత తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించే కబడ్డీ పోటీలకు కొత్తకొండ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అయిన యముడి అప్రోచ్, 9వ తరగతికి చెందిన సాత్విక, సౌజన్య ముగ్గురు విద్యార్థులు హనుమకొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ప్రధానోపాధ్యాయురాలు ఎంపికైన క్రీడాకారులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్‌కుమార్‌ను అభినందించి, మరెన్నో విజయాలు సాధించాలని, క్రీడా స్ఫూర్తి ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ సందర్శించిన ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ నర్సరీని ఎంపీడీఓ వీరేశం సందర్శించారు. శుక్రవారం ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ ఆధ్వర్యంలో ముల్కనూర్ బీసీ కాలనీ నర్సరీ ఎంపీడీవో వీరేశం సందర్శించి నర్సరీలో పూల ఔషధ మొక్కల పెంపకం గురించి, వాటి గ్రామ ప్రజలకు పంపిణీ విధానం పూర్తి విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వంగ కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## -ప్రమాదాలు నివారించేందుకు ఇరువైపులా చెట్లు తొలగింపు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని వీరనారాయణపూర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో దండేపల్లి నుండి వల్బపూర్ వరకు ఇరువైపులా ఏపుగా ఉన్నా చెట్లను, చెత్తను స్వంత ఖర్చులతో డోజర్‌తో చెట్లను తొలగించారు. రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా సొంతకర్చుతో చదును చేసి ప్రజలలో ఔరా అనిపించుకున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దండేపల్లి వాసి ట్రాక్టర్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయాన్ని గమనిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందు జాగ్రత్తగా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి శ్రీదర్‌రావు రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి ప్రజలలో శభాష్ అనిపించుకునానరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు నార్లగిరి మొగిలి, నార్లగిరి నర్సింగం, వంగ రవి, మండ సుమన్ గౌడ్, గ్రామస్తులు చదిరం, అర్జున్, చదిరం రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో కాలనీ టీం ఘనవిజయం

### -మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా శనిగరం సాహు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈపీఎల్‌లో, గత నాలుగు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం జరిగిన ఎల్కతుర్తి కాలనీ వర్సెస్ జగన్నాథ్‌పూర్ మ్యాచ్‌లో ఎల్కతుర్తి కాలనీ టీం ఘన విజయం సాధించారు. మంచి ప్రదర్శన చేసిన సాహు శనిగరపు సాహుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆర్గనైజర్ అంబాల శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి కిరణ్, గోడిశాల వినయ్, అంబాలా కార్తీక్, అంబాల కిట్టు, దయాకర్, పుని, సతీష్, వంశీ, వినయ్, సాగర్, ప్రణయ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో కార్మికుల ర్యాలీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, సిఐటియు మండల కన్వీనర్ వినవంక రమేష్ చారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న సుందరయ్య నగర్ కాలనీ సెంటర్ నుండి, అంబేద్కర్ కూడలి వరకు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల అశోక్ హాజరై మాట్లాడుతూ.. కాంటాక్ట్ విధానం రద్దు చేసి, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, గ్యారంటీలతో కూడిన సేకరణలతో పాటు, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా, పేద, మధ్యతరగతి రైతులకు, కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల మమత, గొల్లె రాధా, వసంత, ముద్రకోల యాదగిరి, రమ, రేణుక, షణ్ముఖం, సుబ్రహ్మణ్యం, శ్రీను, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఎల్కతుర్తి ఎంపిడిఓగా ఎన్.విజయ్‌కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల అభివృద్ధి అధికారిగా ఎన్.విజయ్‌కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఉన్న ఎంపీడీవో సునీత స్థానంలో రావడం విశేషం. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడు తూ.. ఇంత ౕకువ ఐందు ఉన్న సునీత స్థాన చలనం కాగా వారి స్థానములో వచ్చినట్లు వార న్నారు. ప్రభుత్వ ఆదేశాలలోనూ అను సరిస్తూ కింది స్థాయి ఉదో ్యగస్తులను టైం టు టైం ఆఫీసుకు వచ్చే విధంగా కాలయాపన చేయడం నాకు నచ్చదని ఈ సందర్భంగా విజయ్‌కుమార్ అన్నారు. వారు కమలాపూర్, నల్లబెల్లి ఇతర మండలాల్లో ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారని అన్నారు.

## ఢిల్లీలో వ్యవసాయ రైతులపై దాడులు దౌర్జన్యం తగదు

### -జిల్లా నాయకులు శోభన్ బాబు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో యుసిసిఆర్‌ఎంఎల్ వ్యవసాయ జిల్లా నాయకులు ఇల్లెందుల శోభన్‌బాబు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. భారతదేశంలో కర్షక కార్మికులు హక్కుల కోసం చేస్తున్న దీక్షలో భాగంగా ఢిల్లీలో వ్యవసాయ రైతులపై పోలీసులు కేంద్ర ప్రభుత్వం రైతులపై దాడిని ఖండిస్తూ వ్యవసాయ కార్మికులు, కర్షకులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూల్తాయని ఈ సందర్భంగా ఇల్లందర్ శోభన్ బాబు హెచ్చరించారు. రైతులపై ఏ ప్రభుత్వము దాడులు చేసిన ఆ ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమాభివృద్ధి

మోతె,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,జెడ్పీటిసి పి.పుల్లారావులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నామవరం,రాయి పహాడ్ ,కూడలి, సర్వారం గ్రామాలలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి నిధులనుండి మంజూరు చేసిన సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మోతె,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

పాఠశాలలో ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వినే విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాదా ్యయులుగ ా,అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు.శుక్రవారం మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్‌కె.జబ్బార్ విద్యాశాఖ మంత్రిగా, ఎంపిగా సమీన్, ఎమ్మెల్యేగా ఉష,కలెక్టర్‌గా భరత్, డిఈవోగా ఉమేష్‌లు వ్యవహరించారు. మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలకు నిర్ణీత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడానికి స్వపరిపాలన దినోత్సవం అనుభూతిలా మిగులుతుందని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచినవారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీను,బి.శ్రీనివాస చారి, డి.కోటేశ్వర్‌రావు, ఉషా రాణి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాలలో సత్తాచాటిన రాజు

త్రిపురారం,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన చాగంటి రాజు ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాలలో సత్తా చాటా రు.వ ంధ్యతరగతి రైతు కూలీ కుం టుంబానికి చెందిన చాగంటి వెంకటేశ్వర్లు,ముత్యాలమ్మల కుమారుడు రాజు తన ప్రతిభకు పేదరికం అడ్డుకాదని పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా గ్రంధాలయంలో చదువుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం అయి పలువురికి ఆద ర్శంగా నిలిచాడని అభిన ౕందిం చారు. ఈ సందర్భంగా విజేత రాజు మాట్లాడుతూ తనను వెన్నంటి ప్రోత ్సహించి అన్నివిధాల సహకరించిన తన తల్లిదండ్రులు,భార్య ,గ్రంధాలయ నిర్వాహకులు,తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# డబ్బుల అత్యాశతోనే అటవీ జంతువుల వేట..!

**-కానిస్టేబుల్ మరణించిన కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్**

**-వివరాలు వెల్లడించిన సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్**



*కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

డబ్బుల అత్యాశతోనే అటవీ జంతువుల వేటకు పాల్పడినట్లు నిందితులు తెలిపారని కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం అటవీ జంతువుల కోసం అడవిలో విద్యుత్ తీగలు అమర్చగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడె ప్రవీణ్ మరణించిన కేసులో ముగ్గురు నిందితులను శుక్రవారం సాయంత్రం అరెస్ట్‌చూపించి వివరాలు వెల్లడించారు. సిఐ, ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్ ఎస్.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు లక్ష్మీరాజు, హరికుమార్ ఇతర పోలీసు సిబ్బందితో యుక్తంగా కాటారం సిఐకి వచ్చిన సమాచారం మేరకు నేరస్థుడైన కాటారం గ్రామానికి చెందిన ఊదరి రమేష్ ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ ముగ్గురు వ్యక్తులు కలిసి ఉన్నది గమనించి వెంటనే వాళ్లను పట్టుకున్నట్లు తెలిపారు. దీంతో విచారణ చేపట్టి కాటారం గ్రామానికి చెందిన ఊదరి రమేష్, గోగుల రమేష్, గజ్జెల శ్రీనివాస్ అను ముగ్గురు నిందితులు కూలీ పనులు చేసుకొని జీవిస్తారని తెలిపారు. కాగా కూలీ పనులు చేయగా వచ్చే డబ్బులు వారి కుటుంబ అవసరాలకు, స్వంత ఖర్చులకు సరిపోనందున ఏదైనా పని చేసి సులభంగా డబ్బులు సంపాదించుకోవాలనే అత్యాశతో గత 2సంవత్సరాల నుండి ఊదరి రమేష్, గోగుల రమేష్, గజ్జెల శ్రీనివాస్‌లు అడవీ ప్రాంతంలో అటవీ జంతువులను పట్టి వాటి మాంసంను అమ్మితే సులభంగా డబ్బులు సంపాదించవచ్చని ముగ్గురు అనుకోని అటవీ జంతువులు వచ్చే జాడలను కాటారం అటవీ ప్రాంతంలో గుర్తించి కర్రలు పాతి, అట్టి కర్రలకు వైర్‌ను చాపి దానికి మెయిన్ లైన్ నుండి కరెంటు కనెక్షణ్ ఇస్తూ అటవీ జంతువులను పడేసి వాటి మాంసంను ఎవరికీ తెలియకుండా ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నట్లు తెలిపారు. కాగా ఎప్పటిలాగే ఈనెల 11న సాయంత్రం 5:30నిమిషాలకు ముగ్గురు కలిసి జాడి రమేషన భూమి వైపు అడవి ప్రాంతంలో అటవీ జంతువులు వచ్చే జాడలను చూసి సెంట్రింగ్‌కు ఉపయోగించే బైండింగ్ వైర్‌ను తీసుకువచ్చి జాడి రమేష్ పొలం నుండి బ్రాహ్మణవాగు అవుతలి వైపునకు సుమారు 2కిలోమీటర్‌ల దూరం దాక అడవిలో కర్రలు పాతి, అట్టి కర్రలకు వైర్‌ను చాపి దానికి జాడ ఇరమేష్ పొలంలోపి కరెంట్ స్థంభం నుండి కరెంటు కనెక్షన్ ఇవ్వగా అదేరోజు రాత్రి సుమారు 10:15సమయంలో మావోయిస్ట్ పార్టీ సంచరిస్తున్నారనే సమాచారం మేరకు గ్రేహౌండ్స్ పార్టీకి సంబంధించిన 13మంది సిబ్బంది కలిసి కాటారం గ్రామ శివారుల అటవీ ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఊదరి రమేష్, గోగుల రమేష్, గజ్జెల శ్రీనివాస్ అటవీ జంతువుల కోసం కరెంటు సరఫరా కలిగిన 11కేవీ మెయిన్ లైన్ నుండి వైరును నిర్లక్ష్యంగా అమర్చగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్(34) గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ అనునతడు కూంబింగ్ చేస్తూ అట్టి వైరుకు తగలగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయినట్లు తెలిపారు. కాగా సంఘటనకు సంబంధించిన బెండింగ్ వైర్‌ను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తుల హిస్టరీ షీట్‌లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోలీసులు అన్ని గ్రామాలలో అడవి జంతువుల కోసం కరెంట్ వైర్‌లు పెట్టి ప్రజల ప్రాణాలకు హని కలిగించే వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. కావున ఎవరైనా కరెంట్ వైర్‌లు పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించినచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలినపారు. సంఘటనకు సంబంధించిన నిందితులను పట్టుకోవడంలో చాకచాక్యంగా వ్యవహరించినా కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్‌ని, హెడ్ కానిస్టేబుల్ ఎస్.శ్రీనివాస్, కానిస్టేబుళ్ల లక్ష్మీరాజు, హరికుమార్, ఇతర పోలీసు సిబ్బందిని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అభినందించారు.

# నరసింహమూర్తి సేవలు ఎప్పటికీ మరువలేం

**-వీడ్కోలు సమావేశంలో ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు**



*మల్హర్‌రావు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ నరసింహమూర్తికి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపిటీసీలు, తాజీ మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మండలంలో సుదీర్ఘకాలం పనిచేసిన ఎంపిడిఓ నరసింహమూర్తి సేవలు, వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..దాదాపు ఐదున్నర సంవత్సరాల పాటు నిరుపేదలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి నరసింహమూర్తి అని అలాంటి మంచి అధికారి బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయమని అన్నారు. బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ నరసింహమూర్తి మాట్లాడుతూ. .మనసున్న మనుషుల మధ్య ఐదున్నర సంవత్సరాలు గడిచిపోయిందని తనకు ఇన్ని రోజులు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, తన సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, పంచాయతీ రాజ్ ఏఈ అశోక్, మిషన్ భగీరథ ఏఈ హరిత, ఏపిఓ గిరి హరీష్, ఎంపిటీసీ ఏనుగు నాగరాణి, కో-ఆప్షన్ సభ్యుడు ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంద్ విజయవంతం

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్**



*మహాముత్తారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

కేంద్ర బిజేపి కార్పోరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేఖిస్తూ జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఉద్యోగ సంఘాలు అఖిల భారత ఫెడరేషన్‌లు సంయుక్త కిషన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో ప్రజాసంఘాలు, సిఐటీయు వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మహాముత్తారం మండలకేంద్రంలో తాసీల్దార్ కార్యాలయం నుండి స్థూపం వరకు ర్యాలీ తీశారు. ర్యాలీ అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మాకులు, కర్షకులు, ప్రజలు పాల్గొనగా వ్యాపారులు సహకరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.జయప్రద, అంగన్‌వాడీల మండల అధ్యక్షురాలు బెల్లంకొండ భీమక్క, సెక్టార్ అధ్యక్షురాలు ఆర్.భద్రమ్మ, సిహెచ్ లత, ప్రాజెక్టు లీడర్ పి.నిర్మల, చీర్ల మల్లేశ్వరి, అజంతా, సుగుణ, అంగన్‌వాడీలు, ఆయాలు మంచినీళ్ల సరోజన, తైనేని లక్ష్మీ, ఎం.సారక్క, ఆశా వర్కర్‌ల మండల అధ్యక్షురాలు దుర్గం సరిత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.




## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయడం బాధాకరం

**-బిఎస్పీ కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు**

*కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయడం బాధాకరమని బిఎస్పీ కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. .రగంఆరెడ్డి జిల్లా చేవేళ్ల నియోజకవర్గం జన్వాడ గ్రామంలో క్రిష్టియన్ దళితులపైన మతోన్మాద గుండాలు కర్రలతో, రాడ్లతో దళితులపైన దాడిచేయడంతో గాయపడ్డ వ్యక్తులను పరామర్శించడానికి వెళ్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని అరెస్ట్ చేయడం చాలా భాధాకరమని బిఎస్పీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు అన్నారు. మతోన్మాధులు కావాలనే దళితులను భయబ్రాంతులకు గురి చేయడంలో భాగంగా అమాయక ప్రజలపై దాడులకు పాల్పడడం చాలా దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ క్రిస్టియన్‌లకు రక్షణ కరువు అవుతుందన్నారు. ఎవరైతే కర్రలతో, రాడ్లతో దాడి చేసినటువంటి మతోన్మాద వ్యక్తులు ఉన్నారో వెంటనే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్రంలో లౌకిక మత సామరస్యతలు విరాజిల్లేలా ప్రజల్లో సమానత్వం ఉండేవిధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న నూతన ఎస్సై భవాని సేన్

*కాళేశ్వరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



మహదేవపూర్ ఎస్సై 2గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై పీవీఎస్ భవానీ సేన్‌ను బదిలీల్లో భాగంగా కాళేశ్వరం ఎస్సైగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా శుక్రవారం కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో వారు బాధ్యతలు స్వీకరించే క్రమంలో కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇంతకముందు కాళేశ్వరంలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన లక్ష్మణ్ రావు పెద్దపల్లి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

## సూర్యనారాయణ ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

*కాళేశ్వరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి అనుబంధ ఆలయం అయిన శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో రథసప్తమి సందర్భంగా ఆలయంలో సూర్యనారాయణ స్వామి వారికి అర్చకులు వేదపండితులు ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్, ఎంపిటీసీ రేవెల్లి మమత, ఆలయ ధర్మకర్తలు ఆడప సమ్మయ్య, శ్యాంసుందర్ దేవ్డా, మాజీ సర్పంచ్‌లు వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి, మెంగాని మాధవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# నాలుగు కోడ్‌లు మార్చిన లేబర్ చట్టాలను రద్దు చేయాలి

ప్రభాతవార్త-బాలసముద్రం:

రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె సంబంధించిన వరంగల్ రీజియన్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్-1 డిపో గేటు ముందు ధర్నా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీకే స్వామి, రీజియన్ కార్యదర్శి శ్రీనివాస్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రీజియన్ అధ్యక్షుడు



రాంచందర్, కార్యదర్శి టి ఎల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సంహిత బిల్లు 106(1,2)ను రద్దు చేయాలని, నాలుగు కోడ్‌లు మార్చిన లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు జివై గిరి, బియు చారీ, ఈయు అధ్యక్షుడు ఐ.ప్రభాకర్, వరంగల్ టు డిపో అధ్యక్ష కార్యదర్శి రవీందర్, రమణ మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

పర్వతగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మిక చట్టాల 4 కోడ్‌లుగా విభజించి రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మోదీ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకుబ్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. రైతులకు కనీస మద్దుతు ధర ఇవ్వడం లేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకానికి ప్రతి ఏటా నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పరిధినాన్ని 12 గంటలకు పెంచటం సరికాదన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, యువత, ఉద్యోగ, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు బిజెపి అవలంభిస్తూ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతోందన్నారు. ధరలు, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు పెరిగాయన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతం, దేశభక్తి పేరుతో, ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని తిరగబడ పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకుబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్, తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అద్యక్షుడు నకరకంటి రామచందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రంపే నాగరాజు, బోడ సురేష్, వల్లాల రాజేందర్, మహేందర్, రమేష్, కుమార్, రాములు, యాకయ్య, కర్ణాకర్, దయాకర్, రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఒగ్గు మల్ల రాజసాగర్, రజిని బాబు, మౌనిక, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ రావాణా భారత్ బంద్ విజయవంతం

ప్రభాతవార్త-బాలసముద్రం:

ట్రై సిటీ రవాణా కార్మికుల కార్యచరణ నిర్వాహకులు గాదె ప్రభాకర్ రెడ్డి శుక్రవారం జాతీయ కార్మికుల సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ రవాణా భారత్ బంద్ విజయవంతం అయింది, పెద్ద ఎత్తున ఆటో, స్కూల్‌బస్, క్యాబ్, డ్రైవర్లు పెద్ద ఎత్తున గ్రామీణ రవాణా రంగం బంద్‌లో పాల్గొన్నారు. హనుమకొండ ట్రై సిటీలో ఆటో, క్యాబ్, లారీ, డీసీఎం, స్కూల్ బస్సు, టాన్స్పోర్ట్, టాటా ఏసీ, డ్రైవర్స్ అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీ కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. హనుమకొండ టౌన్‌లో ఉదయం నుంచి ఆటోలు స్వచ్చంధంగా బంద్ జరిగింది.



## క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

-ఘనంగా ముగిసిన కేసిఆర్ క్రికెట్ పోటీలు

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో కేసిఆర్ జన్మదిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి పశ్చిమ నియోజకవర్గం, కాకతీయ క్రికెట్ అకాడమి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని, పోటీల్లో గెలుపొందిన 47, 58వ డివిజన్ క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ క్రీడ పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క డివిజన్ నుంచి ఒక్కొటిము ఈ ఆటలో పాల్గొని 26వ డివిజన్ల నుండి 26 టీములు పాల్గొన్నాయని, విన్నర్‌గా 47వ డివిజన్ రన్నర్‌గా 58వ డివిజన్ క్రీడాకారులు గెలుపొందారని అన్నారు. వీరే కాకుండా చాలా మంది కిమ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్‌బ్యాట్స్మెన్, బెష్ట్ కీపర్ అవార్డులను ఇచ్చారు. గెలుపొందినటువంటి క్రీడాకారులకు 24వ తేదిన బిఆ్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ చేతుల మీదుగా అందిస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి క్రీడల అభివృద్ధికి పాల్పడుతామని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినప్పుడు పొంగిపోవద్దు, ఓడిపోయినప్పుడు కుంగిపోవద్దని అన్నారు. ఎన్నికల సంసిద్ధమైన ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మైనార్టీ కమీషన్ సభ్యులు దర్శన్‌సింగ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు డిఇజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, నార్ల రవి, రమేష్, జోరిక రమేష్, న్యాయవాది మంద కుమార్, కాకతీయ క్రికెట్ అకాడమి చైర్మన్ మహమ్మద్ ఫరూక్, మాజీ సెక్రటరి ఉదయభాను, సిరాజ్, ఇర్ఫాన్, సోహెల్, సుగుణాకర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌ను కలిసిన టీఎన్‌జీవోస్

ప్రభాతవార్త- సుబేదారి:



హన్మకొండ జిల్లా టిఎన్‌జీ వోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నూతన డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.రవీందర్‌నాయక్‌ను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్కంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మార్గదర్శకత్వంలో ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేస్తామని అన్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ యూనిట్ అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి హరి, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్‌సుందర్, రామునాయక్, లక్ష్మిప్రసాద్, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

-గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా

విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో

ప్రభాతవార్త-బాలసముద్రం:




దేశంలో బిజెపి ప్రభుత్వం భావి భారత పౌరుల మధ్య కుల, మత విభేదాలు సృష్టించి, విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరించే కుట్రలో భాగంగా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2020ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు చేశారు. శుక్రవారం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసఇస్తూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా హనుమకొండలోని సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి హనుమకొండ కాజీపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించార. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహరావు, ఏఐడిఎస్ఓ జిల్లా ఇన్చార్జి సత్యనారాయణ, పిడిఎస్‌యు నగర కార్యదర్శి రంజిత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఏఐఎస్‌బి జిల్లా నాయకులు బానోతు నవీన్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రిలు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టబెడుతున్నదని అన్నారు. విద్య రంగాన్ని కేంద్ర బడ్జెల్లో 10శాతం నిధులు కేటాయించకుండా విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నదని దుయ్య బట్టారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర బడ్జెల్లో విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలని, పరిశోధన విద్యార్థులందరికీ ఫెలో షిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేకపోతే బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జస్వంత్, అరుణ్, రాకేష్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు మహేష్, వంశీ, ముషారఫ్, బన్నీ, నాయకులు వినయ్, అశోక్, నితీష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాకేష్, వెంకన్న, ఎఐటిఎస్ఓ జిల్లా నాయకులు అభి, గోవింద్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి!

-రాజకీయ చక్రం తిప్పడంలో దిట్ట!

ప్రభాతవార్త- పరకాల:

పరకాల సెగ్మెంట్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పరకాల ఎమ్మెల్గేయా కొనసాగిన ఆయన ఒకసారి టిడిపి నుంచి సర్పంచ్, జడ్పిటిసిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్‌గా కొనసాగారు. ఈ క్రమంలో ఆయనతో పాటు పరకాల మాజీ ఎంపిపి ఆవుశెట్టి సుకన్య, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, బలబద్రరాజు, దేవు శ్రీను తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలుత ఆర్ఎస్ఎస్ నుంచి టిడిపి, బిఆర్ఎస్, బిజెపి పార్టీలో చేరి రాజకీయం చక్రం తిప్పడం మొలుగూరి దిట్ట అనే ప్రాధాన్యత కూడా ఈ ప్రాంతంలో ఉంది.




# పల్లె ప్రకృతి వనం అక్రమార్కులకు అడ్డా

### ఎక్కడ చూసినా మద్యం బాటిల్‌లు, చెత్తా చెదారం

### గ్రామ పంచాయతీలో జ్వాలా ట్రస్ట్ పిర్యాదు

*మంగపేట ఫిబ్రవరి16, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం పల్లె ప్రకృతి వనంలో కొంత మంది అసంఘిక కార్యకలాపాలకు , అక్రమార్కులకు అడ్డాగా మారిందని వారి గురించి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామ పంచాయితీ వారికి శుక్రవారం పిర్యాదు చేయడం జరిగిందని ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామాల్లో చెట్లు పెంచి పచ్చదనాన్ని పెంచాలనే ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. అయితే కొంత మంది ఆకతాయిలకు పల్లె ప్రకృతి వనాలు అడ్డాలుగా మారాయని, ఎక్కడ చూసినా మద్యం సేవించిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, దానిలోనే పడేస్తూ ఉన్నారని, మందుబాటిల్‌లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని తెలిపారు. కమలాపురం పల్లె ప్రకృతి వనం గురించి శుక్రవారం గ్రామ పంచాయితీ కారోబార్ కొమురెల్లికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంపై అధికారులు దృష్టి సారించాలని వాటిపై పర్యవేక్షణ లేక పోవ డంతో కొందరు ఆకత ాయిలు ఇష్టాను సా రంగా వ్యవహ రి స్తున్నారని, పల్లె ప్రకృతి వనం ముందు బోర్డు ఏర్పాటు చేయాలని ఈవి ధంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకుని జరిమానా విధిస్తామని బోర్డులో రాయాలని గ్రామపంచాయతీ వారు వీటిపై దృష్టి సారించాలని కోరారు. ఈకార్యక్రమంలో గౌరవ సలహాదారులు కొలగట్ల నరేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రోహిత్, ఇంతియాజ్ పాల్గొన్నారు.



# మంగపేట మండలంలో నూతన ట్రస్ట్

### వృద్ధాశ్రమంలో ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్

*మంగపేట ఫిబ్రవరి16, ప్రభాతవార్త*

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా నూతన ట్రస్ట్‌ను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని ముందుగా మండల కేంద్రంలోని కొమురగిరి సామ్రాజ్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో కార్యక్రమం చేయడం ఆనంధంగా ఉందని ట్రస్ట్ చైర్మెన్ గుడివాడ శ్రీహరి అన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ తమ ట్రస్ట్ సేవలు ఉంటాయన్నారు. మంగపేట మండలంలోని నూతన ంగా ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో 25కేజీల బియ్యం, పండ్లు మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఈట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ గుడివాడ శ్రీహరి, గౌరవ సలహాదారులు గుండేటి రాజాయాదవ్, చల్లగురుగుల తిరుపతి, సాధనపల్లి కరివర్ధన్, గౌని రమేష్, పిల్లలమర్రి వేణు, ముప్పారపు సందీప్, మూగల రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# సఖి సేవలను మహిళలు వినియోగించుకోవాలి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

సఖీ కేంద్రం అందించే సలహాలు సూచనలను మహిళలు వినియోగించుకోవాలని సఖి కేంద్రం కౌన్సిలర్లు సుధ, నిర్మళ అన్నారు. మండలంలోని ఎల్లాయిగూడెం, కోనాపురం గ్రామాల్లో సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళా గ్రూప్ సభ్యులకు శుక్రవారం అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు వేదింపులకు హింసకు, గురువుతున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఇలాంటి వేదింపులకు గురికావడం ఎంతో విచారకరమన్నారు. తాము అందించే సలహాలు సూచనలతో మహిళలు చైతన్యవంతులు కావాలన్నారు. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సఖి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళా రక్షణ చట్టాలు, గృహ హింస, వేదింపులు, బాలికల అక్రమ రవాణా, అసమానతలను రూపుమాపాలన్నారు. ఇందుకోసం 181, 0879 3571832 నెంబర్‌కు సంప్రదించి మరిన్ని సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించిన సీఐ

*పాలకుర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలపరిధిలోని వ్యాపారస్తులందరికి సీఐ జి.మహేందర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.సాయి ప్రసన్నకుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులు అందరికి కూడా తమతమ షాపుల ముందు ఉంచే కస్టమర్ల వాహనాలు సరైన క్రమ పద్ధతిలో ఏర్పర్చుకోవాలని, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ పాటించనట్లయితే వారికి ఎంవి యాక్టు, టౌన్ న్యూసెన్స్ యాక్టు ప్రకారం జరిమానా వేయడం జరుగుతుందని హెచ్చరించారు. మండల పరిధిలోని ప్రతీ ఒక్కరు కూడా ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

# 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని నిరసన

*జనగామ టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*




గత పదిహేడు సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎం(నేషనల్ హెల్త్ మిషన్) కింద పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని 2వ ఏఎన్ఎం అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షురాలు ఎన్.కవిత కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారత్‌బంద్, దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ స్కూల్ ఆవరణలో శుక్రవారం 2వ ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు సమావేశమయ్యారు. అనంతరం వారు కలెక్టరేట్ చేరుకుని కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 17సంవత్సరాల నుంచి ఎన్‌హెచ్ఎం( నేషనల్ హెల్త్ మిషన్ ) కింద పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను భేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎంకు వేయికోట్లు ప్రతీ సంవత్సరం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 2వ ఏఎన్ఎంలు 25మంది పాల్గొన్నారు.

ములుగు వార్త

# బీజేపీ మండల అధ్యక్షుడిగా రాజశేఖర్

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:*



బీజేపీ మండల అధ్యక్షుడిగా ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన గాడిచర్ల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజశ ేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మక ంుంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ నాయకులు బలరామ్‌కు మరియు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై నీతి,ని జా యితీ లకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# మొబైల్ వ్యాన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### నాబార్డ్ సీజీఎం చింతల సుశీల

*ఐనవోలు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*




గ్రామీణ ప్రాంతాల్లో పండించే వివిధ రకాల ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించే విధంగా మొబైల్ వ్యాన్(బొలెరో వాహనం)ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల అన్నారు.కక్కిరాలపల్లి సహాయ సోషల్ సర్వీస్ సేవా సొసైటీకి నాబార్డ్ సహకారంతో రూరల్ మార్ట్ స్కీంలో భాగంగా మొబైల్ వ్యాన్‌ను అందించారు.ఈసందర్భంగా మొబైల్ వ్యాన్‌ను ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిజిఎంలు శ్వేతాసింగ్,బొల్ల శ్రీనివాస్,డిడిఎం ఎల్ చంద్రశేఖర్,ఏజిఎం రవి చైతన్య,తక్కలపల్లి చందర్‌రావు, ఎండి యాకుబ్,అరూరి బిక్షపతి,ఏ,రాజిరెడ్డి,కొట్టం రా జు,టి .మోహన్,ఎల్.వెంకట్‌రెడ్డి,కొమురయ్య,ఐనవోలు ఎఫ్‌పిసిఎల్ డైరెక్టర్లు సహాయ సంస్థ కార్యదర్శి విజయ్‌కుమార్ ఉన్నారు

# జియాలజి శాస్త్రవేత్తగా ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని బీఎస్సీ జియాలజీ చదివిన నరేష్‌కు ఇటీవల యుపీఎస్సీ నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలలో నరేష్ అర్హత సాధించి జియాలజి శాస్త్రవేత్తగా ఉద్యోగంకు ఎంపికయ్యాడని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బన్న ఐలయ్య తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో కేయూ జియాలజీ విభాగం శాఖాధిపతి ప్రొ.మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, జియాలజీ విభాగం హెచ్ఓడి డాక్టర్ సతీష్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల పీఆర్వో డా.ఆదిరెడ్డి, డా.రాజు, జియాలజీ విభాగం అధ్యాపకులు డా.టి.నవీన్, డా.సిహెచ్.రవి, పుల్ల రమేష్ విద్యార్థిని అభినందించారు.



# రాజకీయాల్లోకి యువత రావాలి: నాయిని భరత్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):
రాజకీయాల్లోకి యువత రావాలని చట్టసభలలో బిసిల రాజ్యాధికార దిశగా యువత ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్‌రోడ్డులో బిసి ప్రజా సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం కులగణన చేపడతామని చెప్పడం సంతోషించదగిన విషయమని అది త్వరగా జరిపించాలని కోరారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెట్‌లో బిసి అభివృద్ధికి రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బిసి ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు సుంకరి మల్లేష్‌వర్మ మాట్లాడుతూ జాతీయస్థాయి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మాదిరిగా పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్ షిప్ పథకం పెట్టాలని, నాణ్యమైన విద్య కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, రెసిడెన్షియల్ పాఠశాల స్కీం, హాస్టళ్లు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రియింబర్స్‌మెంట్‌లను



వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి ప్రజా సంఘం హైదరాబాద్ అధ్యక్షులు కొల్లు సతీష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సంపత్ యాదవ్, నాయకులు పి. నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ బిసి ప్రజా సంఘం జిల్లా అధ్యక్షునిగా సుంకరి మల్లేష్ వర్మ, రామన్నపేట మండల అధ్యక్షునిగా నరసింహాచారికి రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ నియామక పత్రాలను అందజేశారు.

# దేవాలయ అభివృద్ధికి బాధ్యతతో కృషి చేయండి

..ఎంపిపి భవాని పవన్‌కుమార్

చింతపల్లి,16ఫిబ్రవరి,(ప్రభాతవార్త):
దేవాలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లు,ధర్మకర్తలు బాధ్యతతో కృషి చేయాలని చింతపల్లి మండల ఎంపిపి కొందూరు భవాని పవన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాలకు సంబందించిన నూతన పాలక మండలి చైర్మన్‌లను దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ నూతనకమిటిని ఎన్నుకున్నారు.కార్యక్రమానికి ఎంపిపి ముఖ్య అతిథిగా హాజరై కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో ఘనంగా సన్మా



నించారు. ఆలయ కమిటి చైర్మన్‌గా ఊరె లక్ష్మణ్,అంగిరేకుల గోపాల్, ధర్మకర్తలుగా మద్దెల కృష్ణ, కొడిదూటి లక్ష్మమ్మ, చేపూరి నారా యణ చారి, గడ్డం ఆంజ నేయులు, దేరం భాస్కర్ శర్మ, వైద్యుల ప్రవీణ్‌కుమార్ శర్మ, ఇడుకుల్ల రామ్మోహన్, సురిగి వెంకటయ్య, కదారి జంగయ్య, యాదయ్యలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నేతృత్వంలో నిర్వహించి పాలక వర్గాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. గ్రామస్తులు చైర్మన్‌లను, ధర్మకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మహిళా కోలాట బృందాలకు చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

గుర్రంపోడ్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):
గుర్రంపోడ్ మండల కొప్పోలు గ్రామంలోని కోలాట బృందం మహిళలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరవోని నగేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని కోలాట మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం నగేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారకతకు తమ పార్టీ ఎప్పుడు ప్రోత్సహిస్తుందని అందుకు ఉదాహరణ మహాలక్ష్మి పథకం మన రాష్ట్రంలో పక్కాగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బొమ్ము శ్రీను, అయితగోని




వెంకటేశం, పోలే వెంకన్న, కొత్త నాగరాజు, కొత్త రాంబాబు, కొట్ర నరేందర్, మామిడి లింగయ్య, మహ్మద్ ఇర్ఫాన్, అబ్బాస్, పోలెపెల్లి నగేష్, మారపాక శంకర్, ప్రభాకర్, చింతకాయ శంకర్, ఎడ్ల నరేష్, అంజయ్య, మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దైవ చింతనలో మానసిక ప్రశాంతత

...కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి,16ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమ్మెక్యనర్ శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు.అనంతరం ఆలయకమిటి సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నక్కమోని ప్రేమలత పరమేష్,వార్డు మెంబర్స్ నక్కమోని శీను, అనంతుల చిన్న మల్లేష్,మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య,రాములు, కూన మహేందర్, జంగయ్య, భిక్షమయ్య, జంతి వెంకట్‌రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ముసాబ్ అహ్మద్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):
నల్లగొండ మున్సిపల్ కమీషనర్‌గా సయ్యద్ ముసాబ్ అహ్మద్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లగొండ ఏఎంసి ఉన్న సయ్యద్ ముసబ్ అహ్మద్ కమీషనర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. రాష్ట్ర




రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ కౌన్సిలర్ల సహకారంతో పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అనునిత్యం కృషి చేస్తానని పేర్కొన్నారు. కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు అధికారులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యదర్శులకు జర్సీల పంపిణి

చింతపల్లి,16ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



దేవరకొండ డివిజన్ స్థాయి క్రికెట్‌టోర్నమెంట్‌లో పాల్గొనే పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో క్రికెట్ క్రీడా జర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎంపిపి కొందూరు భవాని పవన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెర్సీలను పంపిణి చేసి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడ తాయన్నారు. క్రీడలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సాయి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నాం : జాల మల్లికార్జున్ యాదవ్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):



నిరుద్యోగ యువతకు స్పెక్ట్రమ్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పిస్తున్నామని స్పెక్ట్రమ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జాల మల్లికార్జున్ యాదవ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎల్‌పిటి మార్కెట్‌లో షాప్ సెంటర్ 105లో స్పెక్ట్రమ్ జిల్లా కార్యాలయాన్ని ఆరెంజ్ ప్రాజెక్ట్స డైరెక్టర్ జి అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఓపెన్ ప్లాట్ మార్కెటింగ్‌లో రియల్ ఎస్టేట్‌లో తమ సంస్థ నిరుద్యోగ యువకులకు ఉపాధి మార్గాలను చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేశ్వర్లు, జై విజయ్ కుమార్‌రెడ్డి, వీనారెడ్డి, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ పాదయాత్ర నేటితో 7823 కిలోమీటర్లు పూర్తి

గుర్రంపోడ్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండలంలోని మండల కన్వీనర్ మహేష్ మహారాజ్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ డాక్టర్ మహారాజు చేపట్టినటువంటి 10000 కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర నేటితో 7823 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గుర్రంపోడ్ మండల కేంద్రానికి చేరుకొని సరిగ్గా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ధర్మసమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలో ఏర్పాటు చేసినటువంటి శిలాఫలకం దగ్గర వేడుకలు చేసుకొని కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యాదగిరి మహారాజ్, మరియు నరేష్ మహారాజ్, వెంకట్ మహారాజ్, సర్వయ్య మహారాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**-విది నిర్వహణలో మద్యం సేవించిన డిపిఆర్వో**

**-అనర్హులకు ఇళ్లస్థలాలు, అక్రిడిటేషన్‌కార్డుల జారీ**

**-అవినీతికి పాల్పడుతున్న డిపిఆర్వోపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**-హైకోర్టు ఉత్తర్వులను దిక్కరిస్తున్న డిపిఆర్వో**

**-అనేకమార్లు పిర్యాదులు అందజేసినా పట్టించుకొని జిల్లా అధికారులు**

**-టిడబ్ల్యుజెఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు**

*మహబూబాబాద్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు జారి చేసి ఇళ్లస్థలాలు కేటా యించాలని టిడబ్ల్యుజెఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు కోరారు. శుక్రవారం హైద్రాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐ అండ్ పిఆర్ కమిషనర్ సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూ బాబాద్ డిపిఆర్వో హైకోర్టు ఉత్తర్వులను దిక్కరిస్తూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీకి తెలయ కుండా కొంతమంది తనకు నచ్చిన వారితో రాత్రిపూట కూర్చొని అక్రిడిటేషన్ కోసం ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్టుల ధర ఖాస్తులను తప్పుడు ధృవపత్రాలతో కమిటీలోకి వచ్చిన వారితో తప్పుడు లిస్టు తయారు చేస్తూ కొంత మందిని మాత్రమే ఎంపిక చేశారన్నారు. తప్పుడు ధృవ పత్రాలతో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ లోకి వచ్చిన వారి కార్డులు ఒక్కసారి పరిశిలిస్తే అసలు విషయం బయట పడు తుందని అన్నారు. తప్పుడు పత్రాలతో వచ్చిన వారితో ధరకాస్తులను పరిశీలన చేయిస్తూ కోర్టు ఉత్తర్వులను తొసిపుచ్చు తున్నాడన్నారు. అనేకసార్లు అక్రిడిటేషన్ కమిటీ కూర్చోవాలని వినతులు ఇచ్చినా పట్టించుకోకుండా చివరకు ఫిబ్రవరి 10 సాయంత్రం 5గంటలకు కమిటీ



కూర్చుంటుందని ఒక సర్క్యూలర్ జారీ చేసి తిరిగి అతనే కొంతమంది కమిటీ మెంబర్లకు ఫోన్‌చేసి రావొద్దని నామమాత్రంగానే సర్క్యూలర్ ఇచ్చానని చెప్పి తనకు నచ్చిన కమిటీ సభ్యులతో లిస్టు తయారు చేయించి జిల్లా కలెక్టర్‌కు సమర్పించి అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించాడు. ఈ నేపధ్యంలో అనర్హులైన జర్నలిస్టులతో కార్యాలయం సమయంలో మద్యం సేవించి జర్నలిస్టులతో తగాదాలకు దిగుతున్నాడన్నారు. మీరు ఎవరికి పిర్యాదు చేస్తారో చేసుకోండి నాకేమి కాదని జర్నలిస్టులను ఒకింత బెదిరింపులకు గురిచేస్తు న్నాడన్నారు. ఈ విషయంపై రాష్ట్ర కమి షనర్ విచారణ చేసి డిపిఆర్వోపై చర్యలు తీసుకొని నిబద్ధతతో పనిచేసే డిపిఆర్వోను మహబూ బాబాద్‌కు నియమించాలని కోరారు.

# జాతరలో భక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా సేవలు

**-జాతర ప్రాంతంలో 8 ప్రదేశాల్లో వైద్యక్యాంపులు**

**-కళ్యాణమండపంలో నిరంతరం వైద్యసేవలు**

**-జాతరకు మొబైల్ బృందాల పర్యటన పరిశీలన చేస్తారు**

**-20 నుండి తాత్కాలికంగా ఆసుపత్రి ఏర్పాటు ఉంటుంది**

**-ప్రభాతవార్తతో జిల్లా డీఎం అండ్ హెచ్‌వో అలెం అప్పయ్య**

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారం భక్తులకు వైద్యసేవలను అందిస్తామని భక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అలెం అప్పయ్య. మేడారం వైద్యక్యాంపుపై ప్రభాత వార్తతో మాట్లాడారు. మేడారం ప్రాంతంలోని లక్షలాది మంది భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. కళ్యాణమండపంలో మెగా వైద్యశిభిరం ఏర్పాటు చేసి 10 రోజులు అవుతుంది. 8 టీంల డాక్టర్ల బృందం, మరో 20 మంది స్టాఫ్ నర్సులు, మలేరియా





అధికారులు, హెల్త్ అసిస్టెంట్‌లు, జిల్లా మానిటరింగ్ అధికారులు, మేడారం పరిధిలోని ఆరోగ్య సెంటర్‌ల వైద్యులు ఎల్లాప్పుడు అందు బాటులో ఉంటారు. భక్తులకు కావాల్సిన వైద్యాన్ని అందిస్తుంటారు. చుట్టుపక్కల సమీపంలో భక్తులు అస్వస్థతకు గురైన వాళ్ళు ప్రమాదాలకు గురై పేషేంట్‌లుగా మారిన వాళ్ళు, జంపన్న వాగు, నార్లాపురం, చింతల క్రాస్ ఆర్టీసీ వై.జంక్షన్, పడిగాపురం, ఊరట్టం క్రాస్‌లో హెల్త్ క్యాంపులు, వైద్యశిభిరాలు పనిచేస్తున్నాయి. రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా మలేరియా అధికారులు హెల్త్ సూపర్‌వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు చూస్తారు. వారం రోజులుగా ఈ క్యాంపులు నడుస్తున్నాయి. భక్తులు ఎటువంటి అస్వస్థతకు గురైనా ఉపశమనం పొందేందుకు తాత్కాలిక వైద్యాన్ని కూడా అందిస్తున్నారు. వ్యాధులకు సైతం మందుల పంపిణీ చేస్తున్నారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, వైద్యాధికారులు శిభిరానికి ఒకరు వంతున పరిశీలన చేస్తుంటారు. జాతరలో అత్యవసర సేవలను అందించుటకు అంబులెన్స్‌లు ఉన్నాయి. గతంలో కంటే ఈ సారి జాతర సేవలను విస్తృతం చేశాం. ఎల్లవేళలా శిభిరాలను పర్యవేక్షణ చేయడం జరుగు తుంది. సరైన మందులు, ఆపరేషన్ మెజర్ మెంట్లు అందు బాటులో ఉన్నాయి. సేవల ందించే అధికారులు అన్ని ఆరోగ్య కేంద్రాల నుండి మేడారం




వైద్యశిభిరానికి వస్తుంటారు. మలేరియా అధికారులు జీఎంవో సంజీవరావు, ఎం.డీ.ఖలీల్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు. మేడారం జాతరను ఈ సారి ప్రతిష్టాత్మకంగా తీసుకుని సేవలను విస్తృతం చేశాం. వైద్యఆరోగ్య శాఖ అధికారులు పూర్తి స్థాయిలో పటిష్టమైన చర్యలను అందిస్తున్నారు. పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భక్తులకు మెరుగైన వైద్యం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

# వైద్యవృత్తిని గౌరవిస్తూ ప్రజలకు వైద్యసేవలు అందించాలి

**-తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

వైద్యవృత్తిలోని అధికారులు, సిబ్బంది వైద్య వృత్తిని గౌరవంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటూసేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్ వైద్యులను కోరారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గా నియమితులై వరంగల్ నగరానికి వచ్చిన సందర్భంగా డా.బి.రవీంద్రనాయక్‌కు ఘనస్వాగతం పలికారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ రవీంద్రనాయక్‌కు పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి సమావేశం ప్రారంభించారు. అనంతరం వరంగల్‌లోని ఐఎంఏ హాల్లో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్ వరంగల్, హన్మకొండ జిల్లాల డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజలు సాధారణంగా ప్రజా ఆరోగ్యసేవలు పొందడానికి సిద్ధంగా ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని మన ఉద్యోగ ధర్మంను నిర్వహించడం వలన వారికి ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ప్రజలకు వ్యాధులు రాకుండా ముందుగానే పలు సూచనలు అందించి తగు చర్యలపై సిద్ధం చేయాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్దేశించి ఆరోగ్య సూచికలకు అనుగుణంగా మన సేవల గణాంకాలను పూర్తిచేయాలని కోరారు. సలహాలు చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకట రమణ మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వోలు డా.సుదీ ర్‌సింగ్, డా.మదన్మోహన్, డిప్యూటీ డిఎంహెచ్‌వోలు డా.గోపాలరావు, డా.ప్రకాష్, డా.యాకూబ్‌పాషా, ప్రోగ్రాం అధికారులు, డా.పద్మశ్రీ డా.హిమబిందు, డా.వాణిశ్రీ, డా.ఉమాశ్రీ, డా.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్‌ను వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన డీఎండీహెచ్‌వోలు, వైద్యులు, సిబ్బంది గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-కీటక సంబందిత వ్యాదులను అరికట్టాలి**

**-జిల్లా వైద్యాధికారి అంబరీష**

*మహబూబాబాద్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



జిల్లాలోని ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఎ హాలులో కిటక జనిత వ్యాదులపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో కిటక జనిత వ్యాదులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాది, చికెన్ గునియా వ్యాదులను అరికట్టడానికి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని అన్నారు. చలితో జ్వరం వచ్చిన వెంటనే మలేరియా, రక్తనమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ డయగ్నస్టిక్ టెస్ట్ చేయించాలన్నారు. వీటి ప్రజలకు అవ గాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డిఐఓ డాక్టర్ నాగేశ్వర్‌రావు, రాంబాబు, ప్రత్యూష, శ్రావణ్‌కుమార్, కమ్యూనిటి హెల్త్‌ఆఫీసర్ కృష్ణార్జున రావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపిచంద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, పురుషోత్తం, ఫహీముద్దిన్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

*కాజీపేట, ప్రభాతవార్త :*



కాజీపేట విద్యానగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలుర)లో గత విద్యా సంవత్సరంలో టెన్త్‌మెరిట్‌లో ఉత్తీర్నులైన విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు సర్టిఫికెట్లను మాజీ సైనికుడు, ఆ పాఠశాల పూర్వ విద్యార్థి జీజేరావు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం జి.సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గత విద్యా సంవత్సరంలో టెన్త్ మెరిట్‌లో ఉత్తీర్నులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జీజే రావు, ఆయన సతీమణిని పాఠశాల హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో హక్కు పత్రాలు, మంచినీటి వసతిపై మాట్లాడిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*





అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పోడు రైతుల హక్కు పత్రాల విషయమై, నియోజకవర్గానికి త్రాగునీటి సవతి కల్పించాలనే అంశంపై ప్రసంగించారు. 2014 నుండి 23 వరకు గత ప్రభుత్వం పోడు రైతులకు హక్కుపత్రాలు ఇచ్చి అట్టి భూముల్లో బోరులు బావులు తవ్వు కోవడానికి అనుమతి ఇవ్వకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని హక్కుపత్రాలు ఉన్న రైతులందరికి బోరులు, బావులు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గానికి త్రాగునీటి సమస్య ఉందని గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా పంపించే త్రాగునీరు నర్సంపేట నియోజకవర్గానికి అందడం లేదని వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలో ఉన్న డీఫ్లోరైడ్ ప్రాజెక్టును పునరుద్దరిస్తే నియోజకవర్గ ప్రజలందరికి త్రాగునీరు అందించవచ్చని అన్నారు. ఇందుకోసం రూపాయలు ఆరు కోట్ల నుంచి 10 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అన్నారు. ఇందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ పోడు రైతుల విషయమై చర్చిస్తామని మంచినీటి పునరుద్దరణ కోసం రూపాయలు పదికోట్లయినా మంజూరి చేస్తామని హామి ఇచ్చారు.

# అజర హస్పిటల్‌లో మరింత మెరుగైన వైద్య సేవలు

### ఫిజియోథెరపితో పాటు పునరావాస కేంద్రం ప్రారంభం

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం ములుగు రోడ్డు ప్రాంత పరిధిలో గల అజర హస్పిటల్‌లో విశిష్ట అనుభవం కలిగిన వైద్యనిపుణులు సిబ్బందితో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యుఎస్ ఇంపార్టెంట్ ఎలక్ట్రో థెరపి యూని ట్‌తో ఫిజియోథెరపీతో పాటు పునరావాస కేంద్రాన్ని అజర హస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు శివ సుబ్రహ్మణ్యంతో కలిసి ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ డా.పగడాల కాళీ ప్రసాద్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలతఓ పాటు ఆరోగ్య భరోసాను ఇవ్వడం కోసమే ఇక నుండి పట్టణం నుంచి పల్లె ప్రజలు హైదరాబాద్ వంటి మహానగరాలకు వైద్య సహాయం కోసం వెళ్లకుండా ఇక్కడే అజర హస్పిటల్‌లో తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం పొంద వచ్చునని తెలిపారు. ప్రజలందరూ వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ వైద్యులు డా.వివ్వేల మోహన్‌దాస్, కెఎంసి ప్రిన్సిపాల్ డా.వలపు దాసు చంద్రశేఖర్, ఎంజిఎం సూపరిటెండెంట్ డా.పగడాల కాళీ ప్రసాదరావు, ఐఎంఎ స్టేట్ ప్రెసిడెంట్ మాగంటి శేషు మాధవ్, కె.నాగార్జున



రెడ్డి, ఎలక్ట్ ఐఎంఏ ప్రెసిడెంట్ అన్వర్, ఐఎంఎ కార్యదర్శి డా.బి.శ్రీనివాస్, అజర హస్పిటల్ చైర్మన్ డా.అప్పాల సుధాకర్, డా.పెరుమాండ్ల రామకృష్ణ, స్టేట్ ప్రెసిడెంట్ సిరికొండ వంశీ, జిల్లా ప్రెసిడెంట్ డబ్ల్యూపిఎ పి.హరీష్, అజర హస్పిటల్ ఫిజియెథెరిపిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిల్లల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి విద్యార్థుల నుంచి స్పందన రావడమే కాక శిబిరంలో సైన్సు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. అలాగే ప్రతి ఏడాది పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయాల్సిందిగా జువాలజి విభాగాధిపతి డాక్టర్ సతీష్‌ను కోరారు. అనంతరం క్యాంప్ నిర్వహణకు సహకరించిన దేశాయిపేటకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్ మాట్లాడుతూ చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు



వివిధ రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతు న్నామని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియో గించుకోవాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉచితంగా రక్త నమూనాలు సేకరించి వారికి థైరాయిడ్, లిపిడ్, డయాబెటిస్, కాలేయ, కిడ్నీ సంబంధ వ్యాధులను గుర్తించడానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు చేసి వారి రక్త నమూనాలు సేకరించి వారికి రెండోరోజుల్లో రిపోర్టుల తెలుపుతామన్నారు. అలాగే డాక్టర్ శరత్ కంటి వైద్యశాల డాక్టర్ ప్రవీణ్ అనిల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియర్ అనిల్, డాక్టర్ మోహన్, కుమార్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, రమేష్, రఫీ, ఉదయ, గంగయ్య, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ

### - వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లాకు సంబంధించిన ఈవీఎంల మొద టిదశ తనిఖీ ప్రక్రియ శుక్రవారంతో ముగిసిందని వరంగల్‌జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాం వద్ద ఈనెల 5వ తేదీ నుంచి ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ ప్రారంభమై శుక్రవారానికి పూర్తయ్యింది. ఈసందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల గోదాం వద్ద ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ అనంతరం గుర్తింపు పొందిన వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టిన మాక్‌పోలింగ్‌ను పరిశీలించి వాటి వివరలను



జిల్లా కలెక్టర్ ఆర్డీవో వాసుచంద్రను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాక్ పోల్ లెక్కింపు, సరైన నిర్ధారణ అనంతరం ఈవీఎంలను పోలీస్ భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు తరలించి కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో వాసుచంద్ర సమక్షంలో అధికారులు సీల్ వేశారు. కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు రమేష్, నాయబ్ తహసీల్దార్లు రంజిత్‌కుమార్, హనీఫ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర సమాచారంతో బడ్జెట్ రూపకల్పన చేయాలి

### - మేయర్ గుండు సుధారాణి

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

సమగ్ర సమాచారంతో బడ్జెట్ రూపకల్పన చేయాలని మేయర్ గుండు సుధారాణి తెలిపారు. శుకవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ చాంబర్‌లో బడ్జెట్ రూప కల్పనపై వివిధ విభాగాధిపతులతో మేయర్ సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్ వివిధ



అంశా లలో బల్దియా ఖర్చుపెడుతున్న కేటాయించనున్న ఆర్థిక అంశాలను మేయర్‌కు వివరించారు. బడ్జెట్‌కు సంబంధించి వివిధ విభాగాల వారు ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే అదనపు కమిషనర్‌కు సూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని కమిషనర్ ఈ సందర్భంగా మేయర్ అన్నారు. కార్యక్రమంలో ఎస్‌సీ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజేష్, ఉపకమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, హెచ్‌వో రమేష్, ఈఈలు శ్రీనివాసరావు, బీఎల్.శ్రీనివాస్, సంజయ్‌కుమార్, ఆర్‌ఓలు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో సేవాలాల్ మహారాజ్ జయంతి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ఆచార్య వ్యవహారాలను ప్రచారం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సంత్ సేవాలాల్ బంజార చైతన్యానికి ఎనలేని కృషిచేసిన వ్యక్తి అని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అన్నారు. కార్యక్రమంలో కళాశాల సహాక రిజిస్ట్రర్ సరళదేవి, మాధవి, అధ్యాపకులు డా.చందులాల్, డా.ప్రసాద్, డా.నరేష్, డా.హరికుమార్, పీఆర్వో ఆదిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే

### ప్రత్యేక పూజల్లో నన్నపునేని దంపతులు

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. స్వామి వారి సన్నిధిలో నరేందర్, వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ రాజరాజ్వేర స్వామిని వేడుకున్నట్లు నరేందర్ తెలిపారు.

## బంద్ విజయవంతం

*కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త బంద్ శుక్రవారం కురవిలో విజయవంతం అయింది. అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకోలు నిర్వహించారు. అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని పైగా కార్మిక, కర్షక విధానాలను వ్యతిరేకంగా లేబర్‌కోడలను తెచ్చిందని వెంటనే నాలుగు లెబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. మద్యతరగతి రైతులందరికి ఒకేసారి రుణమాఫి చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఉద్యోగులందరికి పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలన్నారు. 2023భూసేకరణ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు. ఈ బంద్‌లో మల్లేడి కోటయ్య, సుధాకర్‌రెడ్డి, పాపయ్య, పొతుగంటి మల్లయ్య, నల్లపు సుధాకర్, షేక్ మల్సూర్, మాలోతు కిషన్, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, నాగరాజులతో పాటు ఆయా సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేటెంట్స్‌తో విస్తృత ఉపాధి అవకాశాలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

పేటెంట్స్‌తో విస్తృత ఉపాధి అవకాశాలు అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ నోడల్ సెల్ డైరెక్టర్ ప్రొ.ప్రసాద్ నీరటి ఆధ్వరయంలో సెనెట్‌హాల్‌లో నిర్వహించిన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ మూడవ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై పేటెంట్స్ ఆవశ్యకత, కెరీర్‌కు దానికి ఉన్న సంబంధం గురించి వివరించారు. మనలో ఉన్న సృజనతో పేటెంట్‌లు సృష్టించవచ్చు అన్నారు. దేశంలో ఈ విషయంలో మరింత అవగాహన అవసరమని, పరిశోధకులు, అధ్యాపకులు ఆ దిశగా ఆలోచించాలన్నారు. వక్తలుగా విచ్చేసిన హైదరాబాద్ ఆశ్లాండ్ పేటెంట్స్ స్పెషలిస్ట్ డైరెక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ పేటెంట్‌లను నమోదు చేసుకునే విధానం, వాటిపరిధి, ఎవరు అర్హులు, దానికి ఉన్న నిబంధనలు ఎలాంటి అంశాలు పేటెంట్ పరిధిలోనికి వస్తున్నాయి అనే విషయాలను వివరించారు. హైదరాబాద్ ఆశ్లాండ్ పేటెంట్స్ స్పెషలిస్ట్ డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ పేటెంట్స్‌కి నిజజీవితానికి ఉన్న సంబంధం పేటెంట్స్ వల్ల కలిగే లాభాలు, వాణిజ్యపరంగా పరిశోధనల పరంగా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి వివరించారు. సుమారు 200మంది విద్యార్థులు, వివిధ డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## తమ్ముడపల్లి, పోచన్నపేట కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖల కమిటీల ఎన్నిక

*బచ్చన్నపేట, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*



డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తమ్మడపల్లి, పోచన్నపేట కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు మండల సమన్వయ కమిటీ నాయకులు తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దొమ్మాట శ్రీను, బొడిగం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పయ్యావుల రాజు, కార్యదర్శిగా కడుదుల సిద్దయ్య, కాంసాని మధుసూదన్‌రెడ్డి, కోశాధికారిగా కొమ్ము సిద్దయ్య, మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలుగా పిల్లి సువర్ణ, ఉపాధ్యక్షురాలుగా శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా కంసాని మౌనిక, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దొమ్మాట చందు, ఉపాధ్యక్షులుగా అబ్బసాని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా మోత్కురి మహేష్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా పోచన్నపేట నూతన గ్రామశాఖ అధ్యక్షునిగా అక్కిరెడ్డి శ్రీధర్, ఉపాధ్యక్షులుగా నర్సింగ ఎల్లేశ్, నర్మెట బాలరాజు, దత్తారపు లాజర్, ప్రధాన కార్యదర్శిగా అవదూత ఉమేష్, సహాయ కార్యదర్శిగా చొప్పరి కొమురయ్య, సంగమల్ల మల్లేశ్, కోశాధికారిగా రేణిగుంట గణేష్, మహిళా అధ్యక్షురాలుగా చింతపండు రాణిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నూకల బాల్‌రెడ్డి, బండకింది హరిబాబు,దయాకర్‌రెడినడ, శ్రీనివాస్, వెంకటరెడినడ, మసూద్, వేణు వందన, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సూర్యుడు జయగోపాల్ సంస్మరణ సభను విజయవంతం చేయండి

*పాలకుర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో మూఢనమ్మకాలు, మూఢ విశ్వాసాల నిర్మూలనకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాడిన ధీశాలి జయగోపాల్ అని ఈనెల 18న వరంగల్‌లో ఆయన సంస్మరణ సభ భారత నాస్తిక సమాజం, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి రాజు సాంబయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సూర్యడిని స్మరించుకొని తన జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందించడం కోసం ఈనెల 18న ఆదివారం హన్మకొండలోని బీమారం రోడ్డులో గల పెరియార్ భవన్‌లో భారత నాస్తిక సమాజం సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ కమిటీ టూ ప్రొటెక్ట్ ఫ్రీ థింకర్స్ కోఆర్డినేటర్ అంతర్జాతీయ బ్రేవ్ మైండ్ అవార్డు గ్రహీత జయగోపాల్ సంస్మరణ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నాస్తిక, హేతువాద, మానవతావాదులు, ప్రజాస్వామిక, ప్రజాతంత్ర వ్యక్తులు, ప్రజాసంఘాల నాయకులు, హక్కుల కార్యకర్తలు హాజరై జయగోపాల్ సంస్మరణ సభను విజయవంతం చేయాలన్నారు.

## లయన్ జైన రమేష్‌కు లయన్స్ అంతర్జాతీయ లీడర్‌షిప్ అవార్డ్

*జనగామ టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*




లయన్ జైన రమేష్‌కు లయన్స్ అంతర్జాతీయ లీడర్‌షిప్ అవార్డ్ లభించినట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల బిక్షపతి తెలిపారు. జనగామ లయన్స్‌క్లబ్ సంస్థ సభ్యుడు, రీజియన్ 7, జోన్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న లయన్ జైన రమేష్ కు 2023-24సంవత్సర కాలంలో అతని సేవలను గుర్తించి లయనిజం మిషన్ 1.5ఉద్యమం కోసం ప్రదర్శించిన లీడర్ లక్షణాలకు గాను లయన్స్ అంతర్జాతీయ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పట్టి హిల్ అంతర్జాతీయ లీడర్‌షిప్ అవార్డును ప్రకటించారు. ఈసందర్భంగా జైన రమేష్ చేసిన అత్యున్నతమైన సేవలను గురించి తెలుపుతూ శుభాకాంక్షలు తెలియచేశారు. కాగా, ఈ అవార్డును గురువారం రాత్రి హన్మకొండలో జరిగిన 320ఎఫ్ జిల్లా క్యాబినెట్ సమావేశంలో పూర్వ జిల్లా గవర్నర్ల చేతులమీదుగా జైన రమేష్‌కు ప్రధానం చేశారు. అంతర్జాతీయ అధ్యక్షురాలు ప్రకటించిన ఈ అవార్డు రమేష్‌కు లభించడం చాలా గొప్పవిషయమని తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. అరుదైన ఈ అవార్డు తమ క్లబ్ సభ్యులకు రావడం చాలా ఆనందంగా ఉందని జనగామ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య తెలిపారు. ఈ అవార్డు రావడంలో జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు ప్రోత్సాహం అభినందనీయమని కొనియాడుతూ పూర్వ జిల్లా గవర్నర్ ముచ్చారాజిరెడ్డి అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్లతోపాటు రీజియన్ చైర్మన్‌లు రాపాక విజయ్, కె.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ చైర్మన్ కృష్ణజీవన్ బజాజ్, లియోచైర్మన్ గంగిశెట్టి ప్రమోద్, జిల్లాఅడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్, క్యాబినెట్ సభ్యులు ఇతర జోన్ చైర్మన్‌లు రీజియన్ చైర్మన్‌లు, జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

## బీసీ కులగణన తీర్మాణం ప్రవేశపెట్టడం పట్ల సంబరాలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*



జనగామ చౌరస్తాలో అసెంబ్లీలో బీసీ కులగణన కోసం తీర్మాణం ప్రవేశపెట్టిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రవీణ్, జిల్లా నాయకుడు ఉడత రవియాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, శుక్రవారం బీసీ కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం హర్షించదగిన విషయమన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌రెడినడ, పీసీసీ ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌లకు శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పుకు పునాది అని, జనాభా దామాషా ప్రకారం సంపద పంచాలని, ఎన్నికల ముందు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్‌లో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారని, రాష్ట్రంలోని వర్గాల వారిగా సమాచారాన్ని ఇంటింటి సర్వేద్వారా పూర్తిచేస్తారని, ఇది మన దేశ చరిత్రలో గొప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మోటె శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, దామెర నాగరాజు, మోర్తాల ప్రభాకరన, యూత్‌కాంగ్రెస్ నాయకులు బస్వగాని అనిల్‌గౌడ్, బీసీ నాయకులు చెరుకూరి శ్రీనివాస్, బండారి ప్రభాకర్, ప్రవీణ్, రాజు, గణేష్, పరమేశ్వర్, రాంచందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

*పాలకుర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో పోరాడి సాధించుకున్న తెలంగాణలో తమ హక్కుల సాధనకోసం కార్మికులు, కర్షకులు సంఘటితంగా పోరాడాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య అన్నారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను పురస్కరించుకుని గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసిన కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు రెడ్‌ఫ్లాగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాన్యపు భుజేందర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్ల అధ్యక్షులు బత్తిని వెంకన్న, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్, జిల్లా నాయకులు బసవ రామచంద్రం, నూనెముంతల యాకన్న, పి.రమేష్, మాసంపెల్లి నాగయ్య, పనికిర రాజు, ఎడ్ల భిక్షపతి, మంద సంపత్, రాము, అంబటి సోమయ్య, కుమార్, కె.సోమన్న, పి.రమేష్, సుందర్, పరశురాములు, ముస్కుఇంద్రారెడ్డి, పరుశరాములు, ఇంటి వెంకట్‌రెడ్డి, తూర్పాటి సారయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు కార్మికుల సమస్యలు సాధించాలంటే బీజేపీని ఓడించాలి

**-మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*




కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతు కార్మికుల మెడపై పెట్టిన కత్తి తొలగిపోవాలంటే రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ఏకైక మార్గమని మాజీ ఎమ్మెల్యే, సిపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో కేంద్ర అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా జనగామ ఏఐటీసీ హమాలీ కార్మికసంఘం కార్యాలయం నుంచి వందలాదిమంది కార్మికులు ప్రదర్శనగా బయలుదేరి జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసభలో రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ సంపద ప్రజల ఆస్తిని కొల్లగొట్టి తనకు అనుకున్న కోటీశ్వరులైన కార్పోరేట్ శక్తులకు ధారపోస్తున్నాడని దీనిని సీపీఐ పార్టీ, ఏఐటీయుసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంపన్నవర్గాల నుంచి ఎన్నికల ఫండు కోసం ఎన్నికల బాండ్లను తీసుకవచ్చిన దానిని సుప్రీంకోర్టు మందలిస్తు వాటిని రద్దుచేసిందన్నారు. ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్దన్, సీపీఐ, రైతుసంఘం నాయకులు చొప్పరి సోమయ్య, మోటె శ్రీశైలం, చామకూర యాకూబ్, కేమిడి మల్లయ్య, రాజు, శ్రీను, మల్లేశం, వీరస్వామి, సిద్దులు, అచ్చయ్య, యాదగిరి, నాగరాజు, చంద్రశేఖర్, సీతారాం పాల్గొన్నారు.

# రైతు కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలి



*నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

దేశవ్యాప్త గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలో బిఆర్‌టియు, సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్‌టియు(న్యూ), ఐఎఫ్‌టియు, రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాకాల రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేష్, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్



మచ్చుతో విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని మోడీ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని గత పది సంవత్సరాలుగా కార్మికులకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కార్మిక వర్గం దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని ఈ కోడులు అమల్లోకి వస్తే కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలుకుతుందని సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. 8 గంటల పని విధానం పోయి రోజుకు 12 గంటల పని చేసే విధంగా చట్టంలో సవరణలు తీసుకొస్తుందని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని ఆహార మరియు నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం ఐక్యంగా ఉండి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, హమాలి జిల్లా అధ్యక్షులు వడిచర్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, సిఐటాయు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, కందికొండ రాజు, ఏఐఎఫ్‌టియు హమాలి నాయకులు మల్లయ్య, జనార్ధన్ శ్రీను, తాపీ సంఘం డివిజన్ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ సందర్భంగా నేడు నల్లబెల్లి మండల సెంటర్‌లో సిఐటియు రైతు కిసాన్ మోర్చ తెలంగాణ రైతు కూలి సంఘం సీపీఎం హమాలి మిల్లు వర్కర్ల ఆధ్వర్యంలో వర్తక వ్యాపార వర్గాల షాపులను మూయించారు. ఈ బంద్‌ను ఉద్దేశించి ఈర్లపైడి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, రైతుల కనీస మద్దతు ధరలు లేకుండా ఇబ్బందుల గురిచేస్తుందని దీని



వల్ల కార్మికులు రైతులు వారి వారి హక్కులను లేకుండా చేస్తుందని విమర్శించారు. మోడి నిర్ణయం వల్ల నిరుద్యోగం, ధరలు, జీఎస్టీ, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేసి దోపిడికి బాటలు వేస్తున్నాడని సీపీఎం కార్యదర్శి కడియాల మనోహర్ అన్నారు. దేశవ్యాప్తంగా ఏ రంగంలోనైనా పనిచేసే కార్మికుల కనీస హక్కులు కాపాడి వారిపై ఎలాంటి భారం పడకుండా చూడాలని అన్నారు. ఈ గ్రామీణ బంద్‌కు నల్లబెల్లి మండల వ్యాపార వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపైడి తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల రాజు, మిల్లు హమాలీ అధ్యక్షులు బొడిగె సమ్మయ్య, ఇస్లావత్ రవి, బయ్యకుమార్, సిఐటియు మండల కార్యదర్శి ఇస్లావత్ నెహ్రు, రైతు సంఘాల నాయులు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె మండల కేంద్రంలో శుక్రవారం విజయవంతమైంది. ఈ మేరకు ఏఐటియుసి, సిఐటియుసి ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులు, ఆటోయూనియన్ కార్మికులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి సిపిఎం మండల క్యాదర్శి నమిండ్ల స్వామి, గుగులోతు నర్సింహలు వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, హమాలీ కార్మికులు, బుర్ర బిక్షపతి, వైనాల రాజు, గుంటి శోభన్, ఎండిపాషా, ముదురుకోల బిక్షపతి, నాంపల్లి సంపత్, వనపర్తి బిక్షపతి, కుసుమ మల్లయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

భారత ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే రైతులు, కార్మికులు వ్యవసాయ కూలీల హక్కులు కాపాడాలంటే మోడి ప్రభుత్వాన్ని గద్దె దిగాల్సిందేనని ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్ కార్యక్రమం చేశారు. ముందుగా వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాల షాపులను బంద్ చేయించి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ చేసి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా చట్టాలను తీసుకొచ్చి సన్నచిన్నకారు రైతులను కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీలుగా మార్చుతున్నారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మతోన్మాద చర్యలకు కోరుకుంటున్నామన్నారు. తాడు రాష్ట్ర అడ్వాయిజర్ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటర్ వాహన చట్టం రద్దు చేయాలన్నారు. సెక్షన్ 106, 1, 2 2019 సవరణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారుతున్నాయన్నారు. వెంటనే ఆటో డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. వీరితో పాటు ఆటో డ్రైవర్లు వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణారెడ్డి, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్, సింగతి కిరణ్, భూమ



అశోక్, శివరాత్రి కుమార్, దామోదర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బూర రమాకృష్ణ, పొగాకు దేవేందర్, రమణాచారి, దండురాజు, నర్సయ్య, బాబురావు, సాంబమూర్తి, సాగర్, శ్రీనివాస్, సురేష్, దిలీప్, స్వామి, సమీర్‌పాషా, చాంద్‌పాషా, సాంబాచారి తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

దేశ స్వతంత్రం ముందు నుండి కొట్లాడితే ఇచ్చినటువంటి కార్మిక హక్కులను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి పెట్టుబడి దారులకు అనుకూలమైన చట్టాలను తీసుకువచ్చినటువంటి నరేంద్రమోడి ప్రభుత్వంపైన దండయాత్ర చేసేందుకు పెద్ద ఎత్తున కార్మిక లోకం సమ్మెతో పాటు గ్రామీణ బంధం విజయవంతంగా నెక్కొండ మండల కేంద్రంలోని ర్యాలీలు తీస్తూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలతో పాటు వ్యాపార సంస్థలను కూడా బంద్ చేయించారు. అంబేద్కర్ సెంటర్ నుండి హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఈ ర్యాలీని ఉద్దేశించి ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు గ్రామపంచాయతీ రాష్ట్ర అధ్యక్షులు చాగంటి వెంకయ్యలు మాట్లాడుతూ సంఘటితంగా, అసంఘటితంగా పనిచేస్తున్న కార్మికులను అందకారంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్ శక్తులకు ఓడియన్ చేసేందుకు ఈ నాలుగు కోడ్‌ల విధానాన్ని నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకువచ్చిందని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని సంఘం పనిచేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కనీస వేతనం కింద 26000 అందించాలని 130 సంవత్సరాల క్రితం కొట్లాడి సాధించినటువంటి పని గంటలను ఇవాళ కాలరాస్తూ 12గంటల విధానాన్ని అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే ఈ నాలుగు చట్టాల విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు నాయకులు తాటికాయల యాకయ్య, కనుకుల దేవపాల మైదం యాకయ్య, ఈదునూరి సాయిలు, భూక్య నరేష్, ఎండి రఫి, ఎండి ఫయాజ్, సింగం ఉపేంద్ర, సింగం హైమ, జన్ను సూరమ్మ, కానుకం ఎలిషా, మోతె వెంకన్న, బానోతు వెంకన్న, కూస లలిత, సావిత్రి సింగం వెంకటలక్ష్మి, బక్కి నర్సయ్య చిలకలపల్లి శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బందంపల్లి గ్రామపంచాయతీ రికార్డుల ఆకస్మికంగా తనిఖీ

*దుగ్గొండి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



మండలంలోని బందంపల్లి గ్రామపంచాయతి రికార్డులను ఆకస్మికంగా జిల్ల పంచాయతీ అధికారి కల్పన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ రికార్డులు పూర్తి స్థాయిలో వ్రాయాలన్నారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వన సేవకులు నర్సరీ మొక్కలను చావకుండా చూసుకోవాలన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను పంపిణి చేసే విధంగా చేయాలన్నారు. తడిచెత్తా, పొడిచెత్త ఎక్కడ పడితే అక్కడ పడవేయవద్దన్నారు. డంపింగ్ యార్డులో వేయాలన్నారు. ప్రతి ఇంటికి ట్రాక్టర్ వస్తుంది అందులో వేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డ్రైనేజి కాల్వలను పరిశుభ్రంగా ఉంచేవిధంగా సిబ్బంది చేయాలన్నారు. అనంతరం స్మశానవాటిక డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక

*దుగ్గొండి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విష్ణుతేజ, వరుణ్, సయ్యద్ ఇర్ఫాన్‌పాషాలు ఎంపికైనట్లు జిల్లా ఉపాధ్యక్షులు రాంరెడ్డి రాంరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరి కక్కెర్ల మల్లిఖార్జున్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ఈనెల 16, 17, 18, 19వ తేదిల్లో సూర్యపేట జిల్లా చింతలపాలెంలో జరుగబోయే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పురుషుల పోటీల్లో పాల్గొని ఆడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు అనగారకుండా చూసుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుం దన్నారు. అనంతరం క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అసోసియేషన్ సభ్యులు పుప్పాల ఎల్లయ్య, సింగతి జనార్ధన్, పొగాకు సమ్మాలు, పూజరి యాదగిరి, వెంకన్న, రంగారెడ్డి, రమేష్, కుమారస్వామి, జమాల్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*నెక్కొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణానికి చెందిన షేక్ రఫీ అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్థీవదేశానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పిఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, వారి వెంట నెక్కొండ మండల నాయకులు ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, దొనికెల సారంగపాని, గుంటుక సోమయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గంగిరెడ్డుల కుటుంబంలో పుట్టి... దేశ సేవకై నిలిచి

-పేద కుటుంబంలో మెరిసిన విద్యాకుసుమాలు

-ప్రభుత్వ పాఠశాలల్లో చదివి లక్ష్యాన్ని సాధించి

-పోలీస్ ఉద్యోగాల్లో అక్కాచెల్లెల్లు





ప్రభాతవార్త- చెన్నారావుపేట:

మారుమూల గ్రామీణ ప్రాంతంలోని ఓ సంచార కుటుంబంలో జన్మించిన ఆ ఇరువురు అక్కా చెళ్ళిల్లు బాల్యం నుండే కష్టాలను ఎదుర్కొని ప్రతిభను నమ్ముకొని దేశసేవకై ముందుకు వచ్చి ఎకంగా పోలీసు ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచిన సంఘటన చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామపరిధిలోని గంగిరెడ్డుల కాలనీలో నిలిచింది. గంగిరెడ్డుల కాలనికి చెందిన దిడ్డి దుర్గమ్మ, దుర్గయ్య, దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారు. ఇందులో మూడో కుమార్తె పావని, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు నియామక పరీక్షల్లో సత్తా చాటుకుంది. దీంతో పావని ఓపెన్ కేటగిరిలో ఏఆర్ విభాగంలో మహిళా కానిస్టేబుల్‌గా ఎంపిక కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుంది. కాగా బాల్యం నుండి పదో తరగతి వరకు చెన్నారావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అలాగే ఇంటర్మీడియట్ అమీనాబాద్‌లోని మోడల్ కళాశాల మహబూబాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**-పావని అక్క సివిల్ కానిస్టేబుల్‌గా....**

కాగా ఈ పేద దంపతుల రెండో కుమార్తె శిరీష సివిల్ కానిస్టేబుల్‌గా విదులు నిర్వహిస్తున్నారు. 2018లో జరిగిన నియామకపు పరీక్షల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా తన యొక్క టాలెంట్‌ను నమ్ముకొని సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కాగా ప్రస్తుతం తాడ్వాయి పోలిస్టేషన్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నానని సివిల్ కానిస్టేబుల్ శిరీష ప్రభాతవార్తతో పేర్కొంది. ఈమె సైతం చెన్నారావుపేటలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి, నర్సంపేట ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ పూర్తి చేయగానే ఉద్యోగం లభించిందన్నారు. మరోవైపు ఓపెన్ యూనివర్సిటి ద్వారా డిగ్రీ పూర్తి చేసిందన్నారు. పాఠశాల స్థాయి నుండే కబడ్డీ విభాగంలో అంచెలంచెలుగా జాతీయ స్థాయి వరకు వెళ్లిందన్నారు. అదే స్పూర్తితో పోలీస్ విభాగంలో స్పోర్ట్స్‌లలో పాల్గొంటూ పలువురికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

**-తల్లిదండ్రుల అండదండ... గురువుల ప్రోత్సాహం.. కానిస్టేబుల్ శిరీష**

తాను ఈ స్థాయికి రావడానికి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల అండదండలతో పాటు విద్యాబుద్దులు నేర్పిన గురువుల ప్రోత్సాహం ఎప్పటికి మరిచిపోలేమన్నారు. బాల్యం నుండే ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడి ప్రతిభను నమ్ముకొని వచ్చామన్నారు. తాను ఎస్ఐగా ఎంపికై సమాజ, దేశ సేవ చేయడమే లక్ష్యమన్నారు.

**-పోలీస్ యూనిఫామ్ అంటే ప్రాణం.. పావని**

తనకు బాల్యం నుండే పోలీసు యూనిఫామ్ అంటే ఎంతో ప్రాణమని ఎప్పటికైనా యూనిఫామ్ ధరించాలనే ఆశ తన అక్క శిరీషను ఆదర్శంగా తీసుకొని తాను ఈ ఘనత సాధించానని పావని ప్రభాతవార్తతో పేర్కొంది. రానున్న రోజుల్లో సివిల్ ఎస్ఐగా ఎంపికై సమాజసేవ చేస్తామన్నారు. ఇందుకు తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రుణం మరిచిపోలేమని వారి యొక్క ఆశయాలను లక్ష్యాన్ని నెరవేరుస్తూ కుటుంబానికి అండగా ఉండి ముందుకు వెళతామన్నారు.

**-తమ కష్టాలు పిల్లలకు రాకూడదనే తాపత్రయం... యువతుల తల్లిదండ్రులు**

తాము గ్రామీణ ప్రాంతంలో కనీస సదుపాయాలు లేక సంచార జీవనంతో ఎన్నో కష్టాలు పడ్డామని తమ ఇబ్బందులు పిల్లలకు రాకూడదనేది తమ తాపత్రయమని తమ తల్లిదండ్రులు దుర్గమ్మ- దుర్గయ్యలు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాలలోనే చదివి గురువుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చారన్నారు. వారు పోలీసు కొలువు సాధించడం ఎంతో గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు.

## కొడవటంచలో ఘనంగా రథసప్తమి వేడుకలు

రేగొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని ఆలయ పూజారులు లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్య వాహన సేవపై స్వామివారికి ఆరాగింపు తీర్థ ప్రసాదము వితరణ జరిగింది. రథసప్తమి వేడుకల్లో భాగంగా భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈవేడుకల్లో ఆలయ కార్యనిర్వహణ అధికారి బిల్ల శ్రీనివాస్, ఆలయ ఛైర్మన్ మాదాడి అనిత కర్ణాకర్ రెడ్డి, ధర్మకర్తలు గండి తిరుపతి, కనుకుంట్ల దేవేందర్, గైని కుమార స్వామి, కాంగ్రెస్ నాయకులు ముల్కనూరు భిక్షపతి, సాంభయ్య, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిపిఆర్ఓగా శ్రీనివాస్ రావు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఎస్.శ్రీనివాస్ రావును నియిమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఎం.హనుమంతు రావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఓ.డిపై విధులు నిర్వహిస్తున్న వి.శ్రీధర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ.డిగా పని చేస్తున్న పౌర సంబంధాల అధికారి ఎస్.శ్రీనివాస్ రావును తిరిగి అధికారి ఎస్.శ్రీనివాస రావును తిరిగి జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిపిఆర్ఓగా కేటాయిస్తూ, వి.శ్రీధర్‌ను బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



నర్సంపేట నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణమూర్తి నర్సంపేట పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్‌ను కలిసి కళాశాల పరిసరాల్లో ఏర్పడే ఇబ్బందుల గురించి అడిగారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణ మూర్తి మాట్లాడుతూ కళాశాలలో, కళాశాల పరిసరాల్లో గాని ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే కఠినంగా వ్యవమరిస్తామని తెలిపారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు భద్రత కొరకు అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కళాశాలలో శాంతిభద్రతలు భంగం కలిగించే ఏ కార్యకలాపాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాల అభివృద్ధి కొరకు తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి కళాశాల ప్రిన్సిపాల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఏ.శ్రీనాథ్, డా.బి.విష్ణుకుమార్, డా.ఐ.శివనాగశ్రీను, ఎం.శైలజ, డా.లకన్‌సింగ్, యంజ నరేందర్, డా.వీ.పూర్ణచందర్, డా.బి. రమేష్, డా. ప్రసూన డా.అరుణ్ కుమారస్వామితో పాటు నాన్‌టీచింగ్ సిబ్బంది కళాశాల ప్రాంగణాన్ని సమీక్షించారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త




సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకులు గోపన్న, పుల్లన్నలను నిన్నరాత్రి బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలను గురి చేస్తున్నారని వారి ఆచూకి నేటి వరకు చెప్పకుండా దాటవేస్తున్నారని న్యూడెమాక్రసీ దళాలే లక్ష్యంగా బయ్యాం ఇల్లందు అటవీ ప్రాంతాలలో పోలీసులు విస్తృతంగా కూమింగులు చేస్తున్నారని వెంటనే కూమింగులను ఆపేసి అరెస్టు చేసిన నాయకులను బేశరథుగా కోర్టులో హాజరుపరచాలని సిపిఎం న్యూడెమాక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వానికి అక్రమ అరెస్టులను నిరసిస్తూ నర్సంపేటలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యూడెమాక్రసీ పార్టీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, మొగిళి ప్రతాప్‌రెడ్డి, ఎలకంటి రాజేందర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను అవలంభిస్తుందని అందులో భాగంగానే న్యూడెమాక్రసీ పార్టీ నాయత్వాన్ని లక్ష్యంగా చేరుకొని ఏజెన్సీలో విస్తృతమైన కూమింగులు చేస్తూ ఏజెన్సీలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నదని ప్రజా ఉద్యమాల ఊపిరిగా ప్రజా పోరాటాల నిర్వహణకై నిత్యం ప్రజలని అంటిపెట్టుకొని పనిచేస్తూ ముందుకు సాగుతూ న్యూడెమాక్రసీ పార్టీని కొన్ని, కొన్ని బూర్జువా శక్తులు దోపిడి శక్తుల కుట్రలను బహిర్గతం చేస్తూ అనేక ప్రతిఘటన పోరాటాలు నిర్వహించిన పార్టీ నాయకత్వాన్ని అంతమొందించాలనే లక్ష్యంతో ప్రధానంగా గత ఆరు నెలల కాలంగా రాష్ట్ర కార్యదర్శిగా అశోక్ అన్న గోపన్నలను అరెస్టు చేయడం కోసం అనేక రకాల కుట్రలు కుతంత్రాలకు రాజ్యం పాల్పడుతుందన్నారు. ఈ క్యాక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు గట్టు కృష్ణ, సుమన్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల కుమార్, ఏఐకేఎంఎస్ డివిజన్ సహాయ కార్యదర్శి భీమగాని మల్లయ్య, నాయకులు, మదు, రాజు, రవి, దేవేందర్, బుర్ర వీరస్వామి, సాంబయ్య, పిడిఎస్‌యూ జిల్లా నాయకులు కొమ్ముక రవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గణన చేపట్టడం హర్షనీయం



నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

చట్టసభల్లో బీసీలకు అవకాశం కల్పించలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన చేపడుతుందని ప్రకటించడం ఎంతో హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు సోల్తి సారయ్యగౌడ్, సాంబరాతి మల్లేషంలు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ గణన చేపడుతామని రాహుల్‌గాంధీ ప్రకటించడం అభినందనీయమని అదేవిధంగా ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గణనకు కట్టుబడి ఉన్నామని త్వరలోనే రాష్ట్రంలో బీసీ గణన చేపడుతామని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రకటించడం బీసీలందరు స్వాగతిస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఓటు బ్యాంకుగా ఉపయోగపడుతున్న బీసీలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలని అందుకు బీసీ గనణ ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు.

# అఖిలభారత ప్రభుత్వ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో నిరసన

**-317జీవోను ఉపసంహరించుకోవాలి**

**-ఔట్‌సోరింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి**



*మహబూబాబాద్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ సమాఖ్య పిలుపు మేరకు శుక్రవారం టిఎన్‌జివో జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్(డిపిహెచ్‌ఎన్‌వో) ఇంచార్జ్, మెడికల్ ఫారం యూనియన్ సెక్రటరి మంగమ్మతో కలిసి మాట్లాడుతూ టిఎన్‌జివో సంస్థకు 75సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఆదాయపన్ను పరిమితి పెంపు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ, 317జీవో ద్వారా ఉద్యోగులను వివిధ ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగిందని వెంటనే అట్టి జీవోను ఉపసంహరంచుకోవాలని అన్నారు. సిపిఎస్ రద్దు వంటి డిమాండ్‌ల సాధనకై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. గత ప్రభుత్వాలు టిఎన్‌జివో ఉద్యోగులను పట్టించుకోలేదన్నారు. 142జీవోను ఏర్పాటు చేసి కమిటీ నిర్మించకుండా అనేక రకాల పోస్టులను అందులో నమోదు చేయకూడదని అన్నారు. సూపర్‌వైజర్ పోస్టులను లేకుండా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర బాధ్యులు నాగబ్రహ్మాచారి, జిల్లా బాధ్యులు రోహిత్‌కుమార్, సోమని, వేణు, భాస్కర్, అజయ్, గోపి, ఎస్ రావు, భరత్, ముజాహిద్, మంగమ్మ, రవీందర్‌రావు, కెవి రాజు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

*మరిపెడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని కట్టబెడుతుందని, దేశంలో మతతత్వ విధానాలను అమలు చేస్తుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల వీరయ్య అన్నారు. శుక్రవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలకేంద్రంలో ఆయా సంఘాల నాయకులతో కలిసి రాస్తారోకో, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికి తగిన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్కచేయకుండా కేంద్రప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటలు పనిచేసే కార్మికునికి 26వేల కనీస వేతనాన్ని ఇవ్వాలన్నారు. రైతుపండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తుండగా వారిపై పైశాచిక దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఆశావర్కర్లకు, అంగన్వాడి టీచర్లకు, మున్సిపాలిటీ, పశుమిత్ర కార్మికులకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దుండి వీరన్న, బెస్త సంపూర్ణ, కొండ ఉప్పలయ్య, ఉపేంద్ర, బాలకృష్ణ, లచ్చయ్య, రాజన్న, పుష్పాంజలి, జ్యోతి, ఆసియా, సునిత, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, మధుసూదన్, వెంకటేష్, యాదగిరి, ముత్తయ్య, షరీఫ్, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, లక్ష్మారెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ విజయవంతం

*గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తు కార్మిక, రైతుసంఘాల ఐక్యకార్యాచరణ శుక్రవారం ఇచ్చిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెపిలుపులో భాగంగా మండలంలో ప్రవేటు పాఠశాలలు, వ్యాపారసంస్థలు మూసివేసి బంద్‌కు సహకరించగా, ప్రభుత్వ పాఠశాలలను కార్మికసంఘాలు బంద్ చేయించగా గ్రామీణ బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారీప్రదర్శనర్యాలీ నిర్వహించి కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక నెహ్రూసెంటర్‌లో నిర్వహించిన సభలో మండల అఖిలపక్షం నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, గుగులోత్ సక్రు, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ మాట్లాడారు. గత 10సంవత్సరాల బిజెపి



ప్రభుత్వ పాలనలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ఆదాయం పడిపోయి పేదరికం పెరిగిపోతు ప్రజాజీవనం అస్తవ్యస్థంగా మారిందని వారు విమర్శించారు. ఆక్స్ ఫాం నివేదిక ప్రకారం దేశంలో 80కోట్లమంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లచట్టాలను వ్యతిరేకిస్తు డిల్లీనగరంలో చేపట్టిన ఆందోళనలో మరణించి రైతుకుటుంబాలకు పరిహారం ఇవ్వలేదన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, ఉద్యోగభద్రత కల్పించి కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, పెన్షన్ 10వేలు, ఉద్యోగాలలో కాంట్రాక్టు పద్దతిని ఆపాలని, కేంద్రప్రభుత్వ సంస్థలలో ఖాళీలను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆహారభద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ప్రజాపంపిణి విస్తరించి 14రకాల నిత్యావసర సరుకులు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అన్ని కార్మిక, వ్యవసాయ సంఘాల నాయకులు గడ్డిపాటి రాజారావు, ఉపేందర్‌రెడ్డి, వీరస్వామి, మల్లయ్య, ఇస్తారి, సర్వన్, నీలాదేవి, తాళ్ళూరి పద్మ, సుజాత, రమాదేవి, కిందయ్య, వెంకటేశ్వర్లు, దస్తగిరి, మౌనిక, ఉమా, వినోద, అఖిలపక్షం నాయకులు ఇమ్మడిగోవిందు, హరినాయక్, నాగమణి, శాంతికుమార్, జంపాల వెంకన్న, వెంకన్న, వెంకటరెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, కార్మికులు, తదితరులున్నారు.

# ఘనంగా సంతుసేవాలాల్ జయంతి

*గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:*

బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంతుసేవాలాల్ మహరాజ్ జయంతిని మండలంలో బంజారాలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల పరిధి రాజుతండా గ్రామంలో సేవాలాల్ మహరాజ్ 285 జయంతి బోగ్‌బందార్ ఉత్సవం పురస్కరించుకొని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిల్యా సమాఖ్య అధ్యక్షురాలు అజ్మీరా సుశీలబాయి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామపెద్దలు, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం బోగ్‌బందార్‌ను సమర్పించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు వచ్చే యేడాది నాటికి గ్రామంలో మందిరం నిర్మాణానికి గోర్‌బంజారా జాతి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తమ సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తు భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు బాణోత్ మంగ్యా, భూక్య హరిలాల్, మాళోత్ సెట్రాం, సిఎల్ఆై మాళోత్ బాబు, మాళోత్ సురేందర్, మాళోత్ బుచ్చా, జాటోత్ రమేష్, భూక్య హరియా, బాణోత్ బుచ్చా, బాణోత్ శ్రీను, మాళోత్ కృష్ణ, భూక్య శ్రీరాం, భూక్య కిషోర్, యువజన సంఘం సభ్యులు, తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధే బిఆర్‌ఎస్ పార్టీ లక్ష్యం

*మరిపెడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



గ్రామాలతోపాటు గిరిజన తండాలు, సంపూర్ణంగా అభివృద్ధి చెందడానికి ఆహర్నిశలు కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయకన సేవలను ఎన్నటికి మర్చిపోలేమని మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత మంజూరు చేసిన రూ.5లక్షలతో 135మీటర్ల అంతర్గత సీసీరోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్యానాయక్ కృషితోనే గ్రామాలతో పాటు గిరిజన తండాలు, అభివృద్ధి పథంలో ఉన్నాయన్నారు. వారు ఓడిపోవడంతో ఐదు సంవత్సరాల గ్రామాభివృద్ది కుంటుపడుతుందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.మధుకర్, నాయకులు తిరుమలరావు, వెంకన్న, శ్రీనివాస్, ఎన్.వెంకన్న, జానయ్య, బి.వెంకన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె సంపూర్ణం

**-మద్దతు తెలిపిన అఖిలపక్ష పార్టీల నాయకులు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీన భారత్ బంద్ శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్షిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు గడిచినా రైతాంగ,



కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఎన్నికల ముందు బిజెపి అధికారంలోకి వస్తే 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. రోజురోజుకు ఉద్యోగ నియామకాలు తగ్గుతున్నాయన్నారు. ధరలను నియంత్రిస్తామని అధికారంలోకి వచ్చాక బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలను కనీవిని రీతిలో పెంచిందన్నారు. నరేంద్రమోడి విధానాలతో కార్పోరేట్‌శక్తుల ఆధాయం విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్రప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తుందని మండిపడ్డారు. కార్పోరేటర్‌లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి శ్రమదోపిడికి గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆయా సంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎస్‌డిపివోగా తిరుపతిరావు

*మహబూబాబాద్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా ఎన్.తిరుపతిరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 1998బ్యాచ్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరి కరీంనగర్‌జిల్లా గొల్లపల్లి, చెందుర్తి, హైద్రాబాద్,పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. 2010లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది పంజాగుట్ట, మియాపూర్, హైద్రాబాద్ ట్రాఫిక్, మాధాపూర్, ఎస్.బిలో విధులు నిర్వహించారు. 2023లో ఎసిపిగా స్పెషల్ వింగ్‌లోపనిచేసి మహబూబాబాద్ ఎస్‌డిపివోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

# కార్మికులను విస్మరిస్తున్న కేంద్రప్రభుత్వాన్ని గద్దెదించాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కార్మిక చట్టాలను విస్మరిస్తున్న కేంద్రప్రభుత్వాన్ని గద్దెదించాలని కార్మిక సంఘాల నేతలు ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, వరిపెల్లి వెంకన్న, పెరుమాండ్ల బాబుగౌడ్‌లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐక్య సాధన కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ.... అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉపాధిహామీ వేతనం రూ. 6వందలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా సంఘాల నేతలు బైస స్వామి, తూటి వెంకట్‌రెడ్డి, చిర్రవెంకన్న, ఇరుగుఅనీల్, ఇరుగునాగన్న, పుల్ల య్య, దస్తగిరి, చిర్రఎల్లయ్య, పాషా, గుగులోతు హేన్మంతు, వెంకన్న, లల్లి, రేణుక, నర్సయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో.........



నర్సింహులపేట : మండల కేంద్రంలో కార్మికసంఘాల కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. సిపిఐ, సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ రంగ కార్మికుల ఆధ్వర్యంలో చౌరస్తా నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించిన అనంతరం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ.... ప్రభుత్వం కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సమస్యను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి మందుల యాకుబ్, నాయకులు సతీష్‌గౌడ్, యాదగిరి, యాకన్న, సురేష్, భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు ఉస్మాన్, అంగన్‌వాడీ టీచర్లు ఆశ, లలిత తదితరులు పాల్గొన్నారు. ఇనుగుర్తిలో....: కేంద్రంలో బిజేపి ప్రభుత్వం ప్రజావ్యతిరేఖ పాలన కొనసాగిస్తుందని ఇది సరికాదని మండల కాంగ్రేస్ అధ్యక్షులు కూరెల్లీ సతీష్ అన్నారు. మండల కేంంద్రదలో పెద్ద భస్టాండ్ నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిపిఎం మండల కార్యదర్శి కావటి నర్సయ్య అధ్యక్షతన సిఐటియు, ఏఐటీయూసీ, రైతు సంఘం, బిఅర్‌టియు, ఐఎఫ్‌టియు, అంగన్‌వాడీ, అశావర్కర్లు, భవన నిర్మాణ



కార్మికలతో బంద్ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఓర్రె కవిత, గ్రామపార్టీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కావటి నర్సయ్య, చిట్టమల్ల యాకయ్య, వీరన్న నాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్నగూడూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త

మండలంలోని జయ్యారం పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కమ్మనబోయిన దివ్య, డిఈవోగా బానోతు జంపన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బిందు, ఎంఈవోగా కార్తిక్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ, ఉపాధ్యాయులు తేజోస్నతరెడ్డి, ఉపేందర్, ఫెరోజ్, రామ్మోహన్‌రెడ్డి,



కిషన్, నవీన్, శ్రీనివాస్, రహింమున్నిసా, శ్రీనివాస్, సింధు, మురళి, శ్రీనివాసులు, కమల తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లి హుండి లెక్కింపు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మహిమన్విత ముత్యాలమ్మ తల్లి హుండిలో భక్తులు సమర్పించుకున్న కానుకలను శుక్రవారం లెక్కింపు చేసినట్లు గ్రామ కార్యదర్శి వేద రాజేశ్వర్ తెలిపారు. ప్రతి ఏట శివరాత్రి ముందు ముత్యాలమ్మ తల్లి, మారెమ్మ తల్లి, పెద్దమ్మలోతు కుంట మైసమ్మలను కలిగిన ఈ దేవాలయంలో బారీ ఎత్తున పండుగ నిర్వహిస్తూ సంబురాలు జరుపుకునే ఆనవాయితీలో బాగంగా భక్తులు సమర్పించుకున్న హుండి లెక్కింపులో రూ.1లక్ష 45వేల 250లు ఆదాయ హుండి ద్వార వచ్చినట్లు, ఈ వచ్చిన ఆదాయాన్ని ఆలయ సుందరీకరణకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడి యాకాంతం, వెంకటయ్య, యాకుబ్, రమేష్, దేవరాజ్, సంతోష్, వాసుదేవ్, కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకన్న, నాగన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమీషనర్‌గా నర్సింహా!

ప్రభాతవార్త- పరకాల:

పరకాల పురపాలక సంఘం నూతన కమీషనర్‌గా కే. నర్సింహ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసన కమీషనర్ శేషాంజన్‌స్వామిని కొత్తగూడెంకు బదిలీ చేశారు.

## అంబేద్కర్ దేవుడు

ప్రభాతవార్త- పరకాల:



అంబేద్కర్‌ను కొలువవలసిన అవసరం దళితులకు ఉందని ఉమ్మడి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొచ్చు దిలీప్ అన్నారు. పరకాల సెగ్మెంట్ దళితుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిలకర శ్రీనివాస్, బండి మొగిళి, మచ్చ దేవేందర్, కోడెపాక రాజేందర్, బొచ్చు రాజు హాజరయ్యారు. దళితులంతా ఐక్యతతో ఉంటే అన్ని హక్కులు సాధించుకోవచ్చునని వ్యక్తులు అన్నారు.

# తొర్రూరు వార్త

## ఎస్సైని కలసిన కాంగ్రెస్ మండల నాయకులు


చిన్నగూడూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



మండల పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సబ్‌ఇన్‌స్పెక్టర్ ఝాన్సీని శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఎస్సైని కలసిన వారిలో మండల కాంగ్రెస్‌పార్టీ మహిళ అధ్యక్షురాలు శోభ, నాయకురాలు రమ, పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు నగేష్, కిరణ్, సుధాకర్, మైనార్టీ, ఎస్టి, ఎస్సి సెల్ అధ్యక్షులు జహంగీర్, వెంకన్న, ఆదాం, కిసాన్‌సెల్ అధ్యక్షుడు బిక్షపతి, సేవాలాల్ మండల అధ్యక్షుడు మోహన్, యూత్ అధ్యక్షుడు వెంకన్న, వర్కింగ్ ప్రసిడెంట్ జీవన్, యువజన నాయకులు రంజిత్‌రెడ్డి, శ్రీను, యాకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు బయలుదేరిన చిన్నగూడూరు వాసులు

చిన్నగూడూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



దేశంలో నూతనంగా నిర్మించబడ్డ బాలరామున్ని దర్శించుకోవడానికి చిన్నగూడూరు వాసులు శుక్రవారం బయలుదేరారు. అయోధ్య హిందూ భక్తులకు పుణ్యస్థలం 700సంవత్సరాల తర్వాత పునర్నించబడ్డ రామాలయాన్నిసందర్శించడానికి వెళ్లడం సంతోషకరంగా ఉందని వారు అన్నారు. ఈ బృందంలో గాడిపల్లి నర్సయ్య, మోడం బిక్షం, సుదగాని వెంకటయ్య, గాడిపెల్లి సత్యనారాయణ, దేశగాని శంకరయ్య, దేశగాని వెంకన్న, కంచనపల్లి వెంకన్నలు ఉన్నారు.

## హ్యాండ్‌బాల్‌లో ర్ట్రాషస్థాయికి ఎంపికైన కోమల్ల విద్యార్థి

రఘునాథపల్లి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :

మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన తాళ్లపల్లి పృథ్వీ హన్మకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో ఈనెల 12న నిర్వహించిన జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ సత్రంహరి తెలిపారు. ఈమేరకు ఈనెల 17,18,19తేదీల్లో కరీంనగర్‌లోని రేపర్తి లయోలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన పృథ్వీరాజ్‌ను గ్రామస్తులు శాలువాతో సత్కరించి అభినందించారు.

# సార్వత్రిక సమ్మెలో భాగంగా రాస్తారోకో

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో కూడా శుక్రవారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్, ఎంసిపిఐయు, సిపిఎంఎల్ ప్రజాపంథా తదితర పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. బిజెపి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ఆందోళన కార్యక్రమంలో



కాంగ్రెస్‌పార్టీ నుండి చిట్టె వెంకటేశ్వర్లు, బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, స్వామి, శివకృష్ణ, ఎంసిపిఐయు నుండి నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, ప్రజాపంథా నుండి భరత్, సిఐటియు నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, విఓఎలు, గ్రామపంచాయతి కార్మికులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## నేడు మండలస్థాయి టాలెంట్ టెస్ట్

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన 8, 9వ తరగతుల విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించనున్నట్లు నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ఒకో తరగతి నుండి మాధ్యమంతో సంబంధం లేకుండా ఒక్కో విద్యార్థిని ఈ టాలెంట్ టెస్టుకు అనుమతిస్తారని తెలిపారు. వీరిలో మండల స్థాయిలో అధికమార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులను జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఆన్‌లైన్‌లో మాత్రమే ఈ టెస్టు నిర్వహిస్తారని తెలిపారు. ఎస్‌సిఇఆర్టీ, డిఇఒల ఆదేశాల మేరకు ఈ టెస్టు నిర్వహించడం జరుగుతున్నదని, మండలంలో జెడ్పీ హైస్కూల్స్, కెజిబివి, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్ దీనిపై దృష్టి సారించి తమతమ విద్యా సంస్థల నుండి 8, 9 వ తరగతులకు చెందిన ఒక్కొక్క విద్యార్థి చొప్పున టాలెంట్ టెస్టుకు పంపించే ఏర్పాట్లు చేయాలని కోరారు.

## మట్టెవాడ ఎహెచ్‌ఎస్‌లో స్కూల్‌డే

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామంలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్‌డే వేడుకలో భాగంగా స్వయంపరిపాలన దినం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో సందడి చేసారు. ఉపాధ్యాయులుగా కొనసాగిన విద్యార్థులతో పాటు అన్ని తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. హెచ్‌ఎంగా, ఎటిడిఓ, పిడి, పిటిటి, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ఇంచార్జి హెచ్‌ఎం శ్యామల, పర్యవేక్షకులుగా ఉపాధ్యాయులు రేగ వెంకన్న, మేడ వెంకన్న వ్యవహరించినట్లు వార్డెన్ దారం శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహ పరిచారు.

## కేసముద్రంలో మానవహారం

కేసముద్రం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు దశునాయక్, మహేందర్‌రెడ్డి, రావుల మురళి, వెంకన్న, ప్రవీణ్, భూక్య వెంకన్న, అయూబ్‌ఖాన్, సుధాకర్, విక్కి, గోపాల్‌రెడ్డి, అలీం, ఎలందర్, చిన్నవెంకన్న, శ్రీను, రాజ్‌కుమార్, ఆశ వర్కర్లు, అంగన్వాడి, పంచాయతీ, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది, రైతుకూలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చేత పనిచేయించడం నేరం

### -ఇసుక క్వారీలో కార్మికులకు అవగాహన

మల్హర్‌రావు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో గల దబ్బగట్టు ఇసుక క్వారీల వద్ద కార్మికులకు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ రాజు శుక్రవారం అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా కార్యదర్శి రాజు మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక క్వారీల వద్ద పిల్లలు పనిచేయడం నిషిద్ధమని, పిల్లల చేత పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఇసుక క్వారీలలో, ప్రమాదకర ప్రదేశాలలో జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కార్మికులకు తెలిపారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యూఎఎస్‌పిసి నిరసన

కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యూఎస్‌పిసి ఆధ్వర్యంలో శుక్రవారం కురవి జెడ్పిహెచ్‌ఎస్‌లో భోజన విరామంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దుచేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాన్ని నిలిపివేయాలని అన్నారు. సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాహిద్, యుటిఎఫ్ నాయకులు రాజశేఖర్, నాయకులు దైద వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీధర్, వెంకన్న, ప్రభాకర్, సురేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకాచౌదరి నియామకం పట్ల మండలకాంగ్రెస్‌పార్టి హర్షం

గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభకు కాంగ్రెస్‌పార్టి తరుపున రేణుకాచౌదరి నియామకం పట్ల మండల కాంగ్రెస్‌పార్టి హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంచి సంబురాలు చేశారు. రేణుకాచౌదరిని రాజ్యసభ స్థానానికి కేటాయించడం సందర్భంగా శుక్రవారం జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల కార్యనిర్వహక అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాలోత్ వెంకట్‌లాల్, శ్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత శంషాద్‌బేగం ఆధ్వర్యంలో మండల పార్టి కార్యాలయంలో స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాజ్యసభ స్థానాన్నికేటాయించినందుకు సోనియాగాంధికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గార్లమండలం అభివృద్దికి ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. అప్పటి లాగానే మండలం మరింత అభివృద్దికి నోచుకోనున్నదని ఆశాభావం వ్యక్తం చే శారు. ఈకార్యక్రమంలో నాయకులు కోలాకుమార్, దీకొండ రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు రాంసింగ్ నాయక్, యాకూబ్‌పాష, శ్రీకాంత్, చరణ్, బండి మంగయ్య, తదితరులున్నారు.

## కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా తమ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం తెలియజేయాలని నర్సంపేట సిఐ రమణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సోషల్ మీడియా నందు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఇప్పటి వరకు పోలీస్‌స్టేషన్‌లో అలాంటి సంఘటనలేవి జరిగినట్లు పోలీసుల దృష్టికి రాలేదని, మీరు నివసించే ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినా అనుమానస్పద వాహనాలు కనపడినట్లయితే 8712685230, 8712685256, 8712685258 నెంబర్లకు తెలియజేయాలని, వేసవి కాలం వస్తున్నందున దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున మీరు దూర ప్రాంతాలకి వెళ్లినట్లయితే అట్టి సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని తెలిపారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రుణపడి ఉంటాం..

కాళేశ్వరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో రూ.10లక్షల నిధులతో సీసీరోడ్డు మంజూరు కావడం జరిగిందని మానేం మహేష్ తెలిపారు. మంజూరైన సీసీ రోడ్డును దళిత కాలనీలో మంద రవి ఇంటి నుండి గోదావరి వరకు నిర్మించడం జరుగుతుందని అన్నారు. గోదావరి స్నానాలకు, అంత్యక్రియల కార్యక్రమాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని, ఇప్పు ఆబాధలు తీరినట్లేనని కాలనీ వాసులు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న నూతన ఎంపిడిఓ వెంకటేశ్వర్లు

కాళేశ్వరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఎంపిడిఓగా బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. కాగా శుక్రవారం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శుభానందదేవి ఆలయంలో వారికి అర్చకులు ఆశీర్వచనం చేశారు. వారివెంట ఎంపిటీసీ రేవెల్లి మమత, కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ స్వచ్చంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలపైన, స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వహకులు కోట డేవిడ్, ఎఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వేచ్ఛ శ్రీ సంస్థ నిర్వాహకురాలు మైస వసంత, స్వచ్ఛంధ సంస్థ వాంటీర్ రాము సేవక్ తదితరులు పాల్గొన్నారు.



# 4044కోట్ల అంచనా వ్యయంతో వార్షిక ప్రణాళికను ఆవిష్కరించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి :**

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో 2024-25కు సంబందించిన 4044కోట్ల అంచనా వ్యయంతో వార్షిక రుణ ప్రణాళికను బ్యాంకు అధికారులతో కలసి ఆవిష్క రించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 వార్షిక ప్రణాళిక లక్ష్యాలను బ్యాంకు అధికారులతో కలసి సమీక్షించగా 3222.76 కోట్లకు గాను 2643.66కోట లక్ష్యాలను సాదించి 82.3 శాతంతో ఉన్నామని తెలిపారు. అందులో పంట రుణాలు 1688.76 కోట్లకు గాను 1108.77 కోట్ల లక్ష్యాలను సాదించి 65.66శాతంతో ఉన్నామన్నారు. అదే విధంగా మహిళా రుణాలలో



351.96 కోట్లకు గాను 426.66కోట్ల లక్ష్యాలను సాదించి 103.35శాతంతో ఉన్నామ న్నారు. జిల్లాలో పొడుపట్టాలు అంద జేసిన రైతులకు రుణాలు ఇవ్వాలని బ్యాంకు అధి కారులకు సూచిస్తూ అందుకు సంబం దించిన వివరాలను గిరిజన సంక్షేమ అధికారులు త్వరితగతిన అంద జేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పురుషోత్తం, ఆయా శాఖల అధికారులు సుధాకర్, సత్యనారాయన, నాబార్డ్ ఎజిఎం చంద్రశేఖర్, ఆర్‌బిఐ డిడిఓ ఎండి అలీబాబా, ఎల్‌డియం సత్య నారాయణ మూర్తి, ఎపిజివిబి ఆర్.ఎం శ్రీధర్‌రెడ్డి, డిసిసిబి ఎజిఎం రాధిక, డియంసి విజయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

విద్యా ర్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జిల్లాలోని స్టేషన్‌రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యా ర్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని టీచర్లకు సూచించారు. ప్రతి సబ్జెక్టుల్లోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అనంతరం జిల్లాలోని ధర్మకంచలో ఉన్న పీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈమేరకు ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. పేషెంట్‌లకు ఇబ్బంది కలగకుండా ఆస్పత్రి సిబ్బంది విధిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. డాక్టర్లు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిపై



ఆగ్రహం వ్యక్తంచేశారు. నార్మల్ డెలివరీలు ప్రోత్స హించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీదేవి, డీఈవో రాము, సిబ్బంది, టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పేట జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**- బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

బల్దియా పరిధి 44డివిజన్ అమ్మవారిపేటలోని సమ్మక్కసారలమ్మ గద్దెల వద్ద ఈనెల 21నుంచి జాతర జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చేయాల్సి న ఏర్పాట్లకోసం శుక్రవారం హన్మకొండ అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్లా, బల్దియా ఉన్నతాధికారులు, హన్మకొండ జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి ఇన్‌చార్జి కమిషనర్ సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, శానిటేషన్‌తోపాటు తాగునీటి వసతి కల్పించాలని, లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈనెల 18లోగా జాతరకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, స్థానిక శాసనసభ్యులు, ఉన్నతాధికారులు, ఆలయ అధికారులు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేసి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే



చర్చించి నిర్ణయాలు తీసుకుని ఏర్పాటు చేస్తామని ఈసందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ జలగం అనిత, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, బల్దియా అదనపు కమిషనర్ రషీద్, ఆర్డీవో రమేష్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కాజీపేట తహసీల్దార్ బావుసింగ్, ఈఈ సంజయ్‌కుమార్, డీఈ సంతోష్‌బాబు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఈ నెల 20వ తేదిన జరుగనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 20వ తేదిన జరుగ నున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, అదే విధంగా మార్చి 3వ తేదిన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ ఐసిడిఎస్, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఫిబ్రవరి 20వ తేదిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని అదేవిధంగా మార్చి మూడవ తేదిన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లును పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్వో వై.వి.గణేష్, డీఈవో డా.అబ్దుల్‌హై, అడిషనల్ డీఎంహెచ్‌వో డా.మదన్‌మోహన్‌రావు, డిప్యూటి డిఎంహెచ్‌వో డా.యాకుబ్‌పాషా, డీఈవో డాక్టర్ వాణిశ్రీ, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఉమాశ్రీ, డిటిసివో డా.హిమబిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*మరిపెడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపాలటి కేంద్రంలో సెయింట్ అగస్టిన్ పాఠశాలలోని కౌంటింగ్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ డేవిడ్, స్థానిక అధికారులతో కలసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబందనల మేరకు చేపట్టాల్సి న పనులను అధికారులకు సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టాలని రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ నంద, ఎన్నికల విభాగం తహశీల్దారు పవన్‌కుమార్, సర్వేయర్ విజయభాస్కర్, డిటి బషీర్, ఆర్.ఐ కృష్ణప్రసాద్, రంజిత్, సందీప్, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకానికి నేడే చివరి తేది

*కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకానికి నేడే చివరి తేదీ అని మండల ఎఈ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఇప్పటికే కొంతమంది ధరఖాస్తు సమర్పించాన్నారు. ఇవ్వని వారు మీ యొక్క సర్వీసు నెంబర్‌కు ప్రజాపాలన ధరఖాస్తు నెంబర్, రేషన్‌కార్డు నెంబర్, ఆధార్‌కార్డు, ఫొన్ నెంబర్ లింకు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఇంకా నమోదు చేసుకోని వారు ఆధార్, రేషన్, ఫొన్‌నెంబర్, ప్రజాపాలన ధరఖాస్తు నెంబర్‌లతో గ్రామపంచాయతీ కార్యాలయానికి రావానలి కోరారు.

# స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

**మొదటి పేజీ తరువాయి :**

*వరంగల్, ప్రభాతవార్త :*



తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నియామకమయ్యారు. చైర్మన్‌తో పాటు సభ్యులుగా ఎం. రమేష్, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, డోర్నకల్‌కు చెందిన మాలోత్ నెహ్రూ నాయక్‌ను నియమిస్తూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. స్టేట్ కమిషనలో ఇద్దరు ఓరుగల్లు వారికి అవకాశం రావడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.

# రాష్ట్ర డిప్యూటి కలెక్టర్స్ అసోసియేషన్ డైరి ఆవిష్కరించిన కలెక్టర్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో రాష్ట్ర డిప్యూటి కలెక్టర్స్ అసోసియేషన్ డైరిని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరిని తీసుకురావడం పట్ల డిప్యూటి కలెక్టర్స్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, డిప్యూటి కలెక్టర్లు, వైవి.గణేష్, ఎల్.రమేష్, శ్రీనివాస్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

